



# విజయభాను







విశాఖపట్నం, గురువారం 19-09-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 09 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ఏపీ ప్రభుత్వ వైద్యుల
# ప్రైవేట్ ప్రాక్టీస్‌పై నిషేధం

- జీతాల పెంపునకు ఆమోదం?
- వైద్యుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలి
- 'ప్రభుత్వాసుపత్రుల దశదిశ మారుస్తాం
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు ప్రాక్టీస్‌పై నిషేధం విధించి.. ఆ మేరకు జీతాలు పెంచాల్సిందిగా సూచించిన నిపుణుల కమిటీ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదం తెలిపారు. ఈ మేరకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా వైద్యుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో చేపట్టాల్సిన సంస్కరణలను సిఫార్సు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుజాతారావు తరువాయి 2లో..

## జోహార్ కోడెల..

- అశ్రునయనాల మధ్య బరువెక్కిన హృదయాలతో తుది వీడ్కోలు
- కోడెల అంత్యక్రియలు పూర్తి..
- హాజరైన టీడీపీ అధినేత చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



నరసారావుపేటః టీడీపీ నేతలు, కార్యకర్తల అశ్రునయనాల మధ్య ఏపీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అంత్యక్రియలు పూర్తయ్యాయి. నరసరావుపేటలోని హిందూ శ్మశానవాటిక స్వర్గపురిలో కుమారుడు అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

ఏపీ మాజీ స్పీకర్, టీడీపీ సీనియర్ నేత డాక్టర్ కోడెల శివప్రసాదరావు అంత్యక్రియలు ముగిశాయి.

నరసరావుపేటలోని గుంటూరు రోడ్డులో ఉన్న హిందూ శ్మశాన వాటిక స్వర్గపురిలో కోడెల అంత్యక్రియలు నిర్వహించారు. కోడెల కుమారుడు రోదిస్తూ తండ్రి చితికి నిప్పంటించారు. తీవ్ర దు:ఖంలో ఉన్న కొడుకు శివరాంను టీడీపీ నేతలు ఓదార్చారు. వేలాది మంది నేతలు, కార్యకర్తలు అశ్రునయనాలతో అంజలి ఘటించారు. కోడెలను కడసారి చూసి నివాళు లర్పించేందుకు వచ్చిన అభిమానులతో స్వర్గపురి కిక్కిరిసిపోయింది. జోహార్ కోడెల నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. పల్నాటి పులి ఇకలేరంటూ పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. బరువెక్కిన హృదయాలతో తుది వీడ్కోలు పలికారు.

### బరువెక్కిన హృదయాలతో తుది వీడ్కోలు

కోడెల అంతిమయాత్రకు వేలాదిగా టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. చెమర్చిన కళ్లతో కోడెల పార్థివ దేహం వెంట నడిచారు. కోడెల నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర కోట సెంటర్, సత్తెనపల్లి రోడ్డు, బరంపేట, పల్నాడు రోడ్డు, మల్లమ్మ సెంటర్ మీదుగా సాగింది. వేలాది మంది టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, మాజీ మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, సుజయకృష్ణ రంగారావు, కాల్వ శ్రీనివాసులు, ఎంపీలు గల్లా జయదేవ్, కేశినేని నాని, పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

### కోడెల స్మృతిచిహ్నం ఏర్పాటు!

కోటప్పకొండ సమీపంలోని సొంత వ్యవసాయ క్షేత్రంలో కోడెల శివ తరువాయి 2లో..

## ఉగాండా పర్యటనకు స్పీకర్ తమ్మినేని



అమరావతి : విదేశీ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఉగాండాలో పర్యటించనున్నారు. ఈ నెల 24 నుంచి 7వ తేదీ వరకు ఆ దేశంలో జరిగే 64వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు స్పీకర్ హాజరుకానున్నారు. ఈ సమావేశంలో యువత, నిరుద్యోగిత, ప్రభుత్వ పాత్ర అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. ఆంధ్రప్రదేశ్ యువతకు ఉద్యోగాల కల?్పన అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. అనంతరం స్విట్జర్లాండ్, పారిస్‌లోనూ స్పీకర్ పర్యటించనున్నారు.

## ఈ-సిగరెట్లపై నిషేధం



న్యూఢిల్లీ: కేంద్ర కేబినెట్ బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎలక్ట్రానిక్ సిగరెట్ల తయారీ, సరఫరా, దిగుమతి, విక్రయాలపై నిషేధం తరువాయి 2లో..

## రైల్వే ఉద్యోగులకు కేంద్రం తీపి కబురు




- 78 రోజుల వేతనం బోనస్
- వరుసగా ఇది ఆరవసారి
- 11 లక్షల మందికి ప్రయోజనం,
- రూ. 2024 కోట్ల వ్యయం

న్యూఢిల్లీ: రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనాన్ని బోనస్‌గా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ బుధవారం నిర్ణయం తీసుకుంది. తద్వారా 11 లక్షల మంది ఉద్యోగులకు దసరా, దీపావళి సందర్భంగా ముందస్తు తీపి కబురు తరువాయి 2లో..

## 'రైతు భరోసా'కు 25 వరకు సర్వే

### వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు



తూర్పుగోదావరి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ రైతు భరోసా పథకం లబ్దిదారుల కోసం బుధవారం నుంచి సర్వే ప్రారంభమయిందని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. ఈ నెల 18 నుంచి 25 వరకు సర్వే కొనసాగుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా సర్వే కోసం మానిటరింగ్ కమిటీలను కూడా నియమించినట్లు పేర్కొన్నారు. బుధవారమిక్కడ ఆయన మాట్లాడుతూ.... అర్హత కలిగిన ప్రతీ రైతుతో పాటు కౌలు రైతు కూడా లబ్దిదారుల జాబితాలో ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు.. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సర్వే వేగవంతంగా పూర్తి చేయడానికి వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, వాలంటీర్లతో కలిసి పని చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతు భరోసా కింద ఇచ్చే ప్రభుత్వం ఇచ్చే సొమ్మును వేరొక రుణాలకు జమ చేయకూడదని బ్యాంకర్లను సీఎం జగన్ ఆదేశించారని కన్నబాబు తెలిపారు.

## అణచివేత ధోరణి తగదు

- మీడియాగొంతు నొక్కడం అప్రజాస్వామికం
- ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



విశాఖ సిటీ: 100 రోజుల పాలనకే జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ముందస్తు అరెస్టులు, కేసులు పెట్టి.. అణచివేత ధోరణిని అవలంభిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరి పాత్ర వారు నిర్వహించాలన్నారు. ప్రముఖ పత్రికలు, చానళ్ల ప్రసారాలను నిలిపివేసి.. మీడియా గొంతు నొక్కడం అప్రజాస్వామికమని కన్నా పేర్కొన్నారు. వెంటనే ఆ చానళ్లు ప్రసారం అయ్యేలా జగన్ చర్యలు తీసుకోవాలని సూచించారు.








## వ్యాపార, వాణిజ్య రంగాలతోనే రాష్ట్రాభివృద్ధి

- మానవ వనరులే మన పెట్టుబడి
- పారిశ్రామికవేత్తలకు ఏపీలో అపార అవకాశాలు
- పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి

విశాఖపట్నం: రాష్ట్రం పరిశ్రమలకు కేంద్రస్థానంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, కామర్స్, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గేట్ వే హోటల్‌లో ఆంధ్ర ప్రదేశ్ చాంబర్స్ నిర్వహించిన కాన్సులేట్ బిజినెస్ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య రంగాలలో రాణించిన నాడే రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి తరువాయి 2లో..





## జిల్లా స్థాయి డాన్సు బేబి డాన్సు, వాలీబాల్ పోటీలు

చోడవరంః వినాయక అనుపు మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోవాడ గ్రామంలో ఈ నెల 21 శనివారం జిల్లా స్థాయి డాన్సు బేబి డాన్స్, జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు విఘ్నేశ్వరస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. డాన్స్ పోటీల విజేతలకు వరుసగా 15 వేలు, 10 వేలు, 7,500, 5 వేలు, 3 వేలు చొప్పున నగదు బహుమతులు ఉంటాయయన్నారు. అలాగే వాలీబాల్ పోటీల విజేతలకు వరుసగా 10 వేలు, 8 వేలు, 5 వేలు, 3 వేలు నగదు బహుమతులు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాలకు డాన్స్ బేబిడాన్స్ పోటీలకు 9573376377, అలాగే వాలీబాల్ పోటీలకు 9848182813, మరియు, 9052509050 మొబైల్ నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

## ఆర్థిక చేయూతకు దరఖాస్తులు చేసుకోవాలి

### ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు

నాతవరంః ప్రభుత్వం ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఆర్థిక చేయూత అందించేందుకు ఈ నెల 25వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు కార్యాలయంలో సంప్రదిస్తే దరఖాస్తు చేయడంపై అవగాహన కల్పిస్తామన్నారు. లబ్ధిదారులు రికార్డులు అందజేస్తే తామే స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని పేర్కొన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓసి కార్పొరేషన్‌ల ద్వారా రుణాలకు అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 30వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీటికి దరఖాస్తు చేసుకోవాలని గ్రామాల్లో కార్యదర్శుల ద్వారా దండోరా కూడా వేయించామని తెలిపారు.

## కుల ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తుల వెల్లువ

మాకవరపాలెంః కార్పొరేషన్ రుణాల ప్రకటనతో తహశీల్దార్ కార్యాలయంలో కులదృవీకరణ పత్రాల కోసం దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి. రెండు రోజుల క్రితం ఎస్సీ, బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రకటించిన నేపథ్యంలో మీ సేవా కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. అలాగే రెవెన్యూ కార్యాలయంలో గత రెండు రోజుల్లోనే 2,300 మంది కుల దృవీకరణ పత్రాల కోసం దరఖాస్తులు చేయడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఒక పక్క ఇంటి స్థలం జాబితాలు, మరో పక్క భూముల స్వచ్ఛీకరణ, ఇంకో పక్క కుల దృవీకరణ పత్రాల జారీ వంటి వాటితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

## పాఠశాలలో మొదలైన ఎన్నికల హడావుడి

కోటవురట్లః పేరెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల హడావుడి మొదలైంది. మండలంలో ప్రాథమిక 36, ప్రాథమికోన్నత 10, ఉన్నత పాఠశాలలు 5 ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఎస్ఎంసిలు ఉండగా వాటి పదవీ కాలం ముగిసి చాలా కాలమైంది. దాంతో హెచ్ఎంలే అన్నీ చూసుకుంటూ వస్తున్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ పేరెంట్ మేనేజ్‌మెంట్ కమిటీగా పాఠశాలల అభివృద్ధికి దోహదపడాలి. ఈ మేరకు సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా అన్ని పాఠశాలల్లో సదండి మొదలైంది. గ్రామాల్లో కూడా నూతన కమిటీ ఎన్నికపై వేడి రాజుకుంది. కమిటీలో స్థానం సంపాదించుకునేందుకు తల్లిదండ్రులు పావులు కదుపుతున్నారు.

## వినేశ్ డబుల్ బొనాంజా : కాంస్యం కైవశం



నూర్ సుల్తాన్ (కజకిస్థాన్): భారత మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ సంచలనం సృష్టించింది. ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్షిప్స్లో కాంస్య పతకం సాధించింది. రెపిఛేజ్ ద్వారా లభించిన అవకాశాన్ని రెండు చేతుల్తో ఒడిసిపట్టింది. దేశంలో అత్యంత విజయవంతమైన కుస్తీ మహిళగా ఘనత అందుకుంది. 52 కిలోల విభాగంలో జరిగిన కాంస్య పోరులో ఆమె గ్రీక్ రెజ్లర్ మరియా ప్రెవోలరకిపై 4-1 తేడాతో అద్భుత విజయం సాధించింది. ప్రపంచ ఛాంపియన్షిప్లో ఆమెకిదే తొలి పతకం కావడం గమనార్హం. మూడుసార్లు విఫలమైన వినేశ్ నాలుగోసారి తన కల నెరవేర్చుకుంది.

పసిడి పతకం అందుకోవాలన్న పట్టుదలతో వినేశ్ ప్రపంచ ఛాంపియన్షిప్లో అడుగు పెట్టింది. ఆమె ఆశలకు జపాన్ రెజ్లర్ మేయు ముకైదా చెక్ పెట్టింది. మేయు ఫైనల్ చేరుకోవడంతో వినేశకు రెపిఛేజ్ రూపంలో అదృష్టం వరించింది. యులియాను 5-0తో, హలెబ్రాండ్ పై 8-2తో ఓడించి కాంస్య పోరుకు ఎంపికైంది. దాంతోపాటు టోక్యో ఒలింపిక్సు అర్హత సాధించిన తొలి రెజ్లర్గా గుర్తింపు పొందింది .

భారత్ తరపున ప్రపంచ ఛాంపియన్షిప్లో పతకం సాధించిన భారత ఏదో మహిళా రెజ్లర్ వినేశ్. అంతకు ముందు అల్కా తోమర్ (2006), గీతా ఫొగాట్ (2012), బబితా ఫొగాట్ (2012) పూజా ధండా (2018) పతకాలు కైవసం చేసుకున్నారు . కామన్వెల్త్, ఆసియా క్రీడల్లో స్వర్ణాలు సాధించిన వినేశ్ ప్రస్తుత పతకంతో దేశంలో అత్యంత విజయవంతమైన రెజ్లర్గా ఘనత సాధించింది. భారత మరో క్రీడాకారిణి పూజా ధడా. సెమీస్లో టెక్నికల్ సుపీరియారిటీతో లియుబోవ్ (రష్యా) చేతిలో ఓటమి పాలైంది. ఇప్పుడు కాంస్యం కోసం పోరాడనుంది.

## ప్లాస్టిక్ నివారణపై సమరం తప్పదు

### ఎంపిడిఒ జయమాధవి



నర్సీపట్నంః ప్లాస్టిక్ నివారణ పై సమరం తప్పదని నర్సీపట్నం ఎంపిడిఒ ఎన్.జయమాధవి అన్నారు. బుధవారం వేములపూడి పంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

వైన్ షాపులు, నేల దుకాణాలు, బజారు దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడరాదని తెలియజేశారు. ఇకపై ప్లాస్టిక్ వాడితే నోటీసులిచ్చి అపరాధ రుసుము వసూలు చేస్తామని హెచ్చరించారు. స్థానిక పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఆశ, అంగన్వాడీ వర్కర్లు, ఆరోగ్యశాఖ, ఐకెపి సిబ్బంది ప్లకార్డులు చేతబూని బ్యానర్లు పట్టుకొని ర్యాలీ చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ పరిపాలన అధికారి దేవాడ సంజీవరావు నిర్వహించడంలో సఫలీకృతులయ్యారు. ఈవోపీఆర్డీ సిహెచ్.ప్రేమలీల, పంచాయతీ కార్యాలయం సిబ్బంది, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్లు ఆశాజ్యోతి, రేవతి, దేవుడమ్మ, సరోజినిరాణితో పాటు ఐకెపి ఏపిఎం జగన్, సిసిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ



విశాఖ సిటీః ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తప్పక కృషి చేయగలనని ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ హామీ ఇచ్చారు. బుధవారం విశాఖ జిల్లా పద్మనాభం మండలం రేగిడి, మద్ది, పద్మనాభంలోగల జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ హైస్కూలులో గల మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించినందుకు రఘువర్మ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఎమ్మెల్సీని ఉపాధ్యా యులు కలిసి సన్మానం చేశారు. తమ సమస్యల గురించి విన్నవించుకున్నారు. ఇందుకు సమాధానంగా ఎమ్మెల్సీ హామీ ఇస్తూ ఉపాధ్యా యులు సమస్యల పరిష్కారానికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు సన్యాసినాయుడు, ఎస్. రమణ, బిఎస్ఎన్ బాలు, యుటిఎఫ్ సన్యాసినాయుడు, యు. రాము, అప్పారావు, అప్పన్న బాబు, కృష్ణ, అప్పలరెడ్డి, మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, ఏపీటీఎఫ్, యుటిఎఫ్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినాయక ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో వేల్పులవీధిలో ఎన్టీఆర్ సృజల స్రవంతి వద్ద శ్రీ సిద్ధి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధనను ప్రముఖ వైద్యులు వైసీపీ నాయకులు డాక్టర్ జి. రామ్మూర్తి ప్రారంభించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన డాక్టర్ రామ్మూర్తిని నిర్వాహకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వినాయక ఉత్సవాలలో భాగంగా పట్టణంలో విజయరామరాజుపేటలో శెట్టి బలిజీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సిఐ భాస్కరరావు హాజరై అన్నసమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పలక రవి, పట్టణ ఎస్ఐలు రాము, హరికృష్ణ, స్దానిక యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



స్దానిక గవరపాలెం చినరామస్వామి కోవెల వద్ద సిద్ధి వినాయక సేవా సంఘం 25 వవార్సికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వార్సికోత్సవానికి ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్సించుకుని, అనంతరం భారీ అన్నసమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ నారాయణరావు, కొణతాల వెంకటరావు, బొడ్డేడ మురళీ, పెంటకోట పూర్నచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## జోహార్ కోడెల..

ప్రసాదరావు స్మృతిచిహ్నం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. గతంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కోడెల చిన్న కుమారుడు సత్యనారాయణ స్మృత్యర్థం ఈ వ్యవసాయ క్షేత్రంలోనే సమాధి ఏర్పాటు చేశారు. అక్కడే కోడెల అస్థికలను ఉంచి స్మృతిచిహ్నం ఏర్పాటు చేయనున్నారు.

## ఏపీ ప్రభుత్వ వైద్యుల ప్రైవేట్ ప్రాక్టీస్‌పై నిషేధం

అధ్యక్షతన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో బుధవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్‌కు.. నివేదికలోని అంశాలను సుజాతారావు వివరించారు. ఈ క్రమంలో కమిటీ చేసిన 100కు పైగా సిఫారసుల గురించి సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వంలో కుదుర్చుకున్న ఒప్పందాల్లోని పలు లోపాలను కూడా కమిటీ బయటపెట్టింది. ఈ క్రమంలో ఈ విషయాలపై ద ృష్టిపెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సీఎం జగన్‌తో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మన విద్యావ్యవస్థల్లో సమూల మార్పులు రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వ ృత్తివిద్యా కోర్సు ఏదైనా సరే.. చివరి ఏడాది వర్క్ ఎక్స్‌పీరియన్స్‌తో ఉండాలని.. అప్రెంటిస్ అన్నది పాఠ్యప్రణాళికలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు. చదువుకున్నదాన్ని ఏవిధంగా అమల్లో పెట్టాలన్నదానిపై పాఠ్యప్రణాళికలో ఉండాలని.. ఈ అంశంపై సూచనలు చేయాల్సిందిగా నిపుణుల కమిటీకి సూచించారు. ఆయన కొనసాగిస్తూ... 'ప్రభుత్వాసుపత్రుల దశదిశ మారుస్తాం. ప్రభుత్వాసుపత్రుల్లో సిబ్బంది కొరత లేకుండా, సదుపాయాలు కల్పించగలిగితేనే వ్యవస్థ బతుకుతుంది. రోగులు ఆస్పత్రికి రాగానే వారికి నమ్మకం కలిగించేలా ఉండాలి. బెడ్లు, దిండ్లు, బెడ్‌షీట్లు, బాత్‌రూమ్స్, ఫ్లోరింగ్, గోడలు వీటన్నింటినీ కూడా మార్చాలి. ఫ్యాన్లు, లైట్లు అన్నీకూడా సరిగ్గా పనిచేయాలి. అవసరమైన చోట ఏసీలు ఏర్పాటు చేయాలి. ఈ మార్పులు చేయగలిగితేనే ప్రభుత్వ ఆస్పత్రుల మీద ప్రజల దృక్పథం మారుతుందని సంబంధిత అధికారులతో పేర్కొన్నారు.

సమీక్ష సమావేశంలో

సీఎం జగన్ తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు

హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోని 150 ఆస్పత్రుల్లో సూపర్ స్పెషాలిటీ సేవలకు ఆరోగ్యశ్రీ వర్తింపు-నవంబర్ 1 నుంచి ప్రారంభం

డిసెంబర్ 21 నుంచి ఆరోగ్యకార్డుల జారీ ప్రారంభం

ఆరోగ్యశ్రీ జాబితాలోకి అదనంగా వ్యాధులు

జనవరి 1 నుంచి కొత్త ప్రతిపాదనలతో ఆరోగ్యశ్రీ పైలెట్ ప్రాజెక్టు కింద అమలు

పశ్చిమ గోదావరి జిల్లాలో 2 వేల వ్యాధులను ఆరోగ్యశ్రీలోకి తీసుకొస్తూ పైలట్ ప్రాజక్ట్ అమలు

మిగిలిన జిల్లాల్లో 1200 వ్యాధులను ఆరోగ్యశ్రీలోకి తీసుకొస్తూ పైలట్ ప్రాజెక్టు కింద అమలు

వేయి దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపు

ఏప్రిల్ 1, 2020 నుంచి జిల్లాల వారీగా అమలు

లోటుపాట్లు గుర్తించి పూర్తిస్థాయి అమలుకు కార్యాచరణ ప్రణాళిక

ఏప్రిల్ 1 నుంచి ఆరోగ్యశ్రీ జిల్లాల వారీగా అమలు ప్రారంభం

ఆపరేషన్ చేయించుకున్నవారికి కోలుకునేంత వరకూ విశ్రాంతి సమయంలో నెలకు రూ.5వేల చొప్పున సహాయం

కాగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న పెన్షన్‌ను విస్తరించడంపై సమావేశంలో చర్చ జరిగింది. ఇక తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నవారికి ప్రభుత్వం ఇప్పటికే రూ.10వేల పెన్షన్‌ను చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇతర దీర్ఘకాలిక వ్యాధులను ఒక కేటగిరీ కిందకు తీసుకు వచ్చి వారికి కూడా నెలకు రూ. 5వేలు ఇవ్వాలని..ఆ మేరకు మార్గదర్శకాలు రూపొందించాల్సిందిగా సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

## ఈ-సిగరెట్లపై నిషేధం

విధించారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వివరాలను వెల్లడించారు. దేశంలోని యువతపై ఈ-సిగరెట్లు చెడు ప్రభావాన్ని చూపుతున్నాయని, దానిని నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ సిగరెట్ల తయారీ, వాడకంపై నిషేధం విధిస్తున్నాం. వాటిపై ప్రకటనలు, విక్రయం కూడా ఇక నేరమే. దీనికి కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించింది అంటూ కేబినెట్ నిర్ణయాలను నిర్మలా వివరించారు. పొగతాగడాన్ని విడిచిపెట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఈ-సిగరెట్లను ఆశ్రయిస్తున్న విషయం తెలిసిందే. ఈ-సిగరెట్లలో పొగాకు వాడకపోయినా ద్రవ రసాయనాలను మండించి వేపర్‌గా మలుస్తారు. వీటిని ఈ-సిగరెట్ల ద్వారా పీల్చడంతో ధూమపానప్రియుల ఆరోగ్యం దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఈ-సిగరెట్ల తయారీ, దిగుమతి, రవాణా, సరఫరా, వీటికి సంబంధించి ప్రకటనలు ఇవ్వడం నేరంగా పరిగణిస్తూ వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. దీనికి కేంద్ర కేబినెట్ భేటీ ఆమోదం తెలిపింది.

## రైల్వే ఉద్యోగులకు కేంద్రం తీపి కబురు

అందించింది. రైల్వే సిబ్బందికి బోనస్ అందించడం వరుసగా ఇది ఆరవ సంవత్సరం అని కేబినెట్ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి రూ . 2024 కోట్ల వ్యయం అవుతుందన్నారు.

## వ్యాపార, వాణిజ్య రంగాలతోనే రాష్ట్రాభివృద్ధి

చెందుతుందన్నారు. ఆచరణాత్మక కార్యక్రమాలతో పారిశ్రామికరంగం లో రాష్ట్రాన్ని ముందుండేలా తీర్చిదిద్దుతా మన్నారు. ఏ దేశంలో లేనంతగా మన రాష్ట్రంలో అపారమైన నైపుణ్యత కలిగిన మానవ వనరులు ఉన్నాయని, వారిని సక్రమంగా వినియోగించుకుంటే పెట్టుబడులు వాటంతటవే వచ్చే వీలుంటుందన్నారు.రాష్ట్రంలో మానవ వనరులు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ ఇచ్చి ప్రపంచంలో మేటి గా తీర్చిదిద్దుతామన్నారు. పరిశ్రమలకు సులువుగా అనుమతులు ఇచ్చే ఏక గవాక్ష పద్ధతి అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లోనే 5 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఆటోమొబైల్ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వాహనాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు.త్వరలో నే రాష్ట్రంలో నూతన ఎలక్ట్రిల్ వాహనాల పాలసీ తీసుకువస్తాం మన్నారు. రాష్ట్రంలో నీటి వనరులు వినియోగించుకుంటూ పరిశ్రమల అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. జిల్లాల వారిగా ఆయా పరిశ్రమలకు అనువైన, కావలిసిన భూమిని సమకూర్చి , మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.

పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ విశాఖపట్నం పారిశ్రామికంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని, ప్రపంచ పెట్టుబడిదారులకు అన్ని రంగాలలో ఇక్కడ ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయా రంగాల అభివృద్ధికి వారికి దిశానిర్ధేశం చేసే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక రంగంలో వివిధ రకాల పెట్టుబడులకు ఆస్కారం ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలోనే బ్రాండిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, గంగవరం పోర్టు మొదలైన ఎన్నో రకాలుగా పారిశ్రామిక అభివృద్ధి జరిగిందన్నారు. తమ ప్రభుత్వం మూడు నెలల కాలంలోనే 4లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. పరిశ్రమలకు కావలసిన అన్ని అనుమతులను తక్షణం మంజూరు చేయాలని వారికి, స్థానికుల నుండి ఎటువంటి హెచ్చరికలు ఆందోళనలు లేకుండా చూడాలని జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎంతో మంది పెట్టుబడిదారులు స్థానికుల సహాయ సహకారాలతో అభివృద్ధి చెందడం తనకు తెలుసునని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షులు వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని నౌకాశ్రయాలకు సమీపంలో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ, ఆధ్యాత్మిక పర్యటనకు తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంటు సభ్యులు ఎ. రఘురామ కృష్ణరాజు, ఏపీ చాంబర్స్ అధ్యక్షులు జి సాంబశివరావు వివిధ దేశాలకు చెందిన కన్సులేట్స్, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## మోదీతో మమతా బెనర్జీ భేటీ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీతో బెంగాల్ ముఖ్యమంత్రి, త ృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతాబెనర్జీ సమావేశమయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో బుధవారం ఇద్దరు సమావేశమయ్యారు. మోదీ మంగళవారం తన 69వ పుట్టినరోజును జరుపుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మమత తన తరపున మోదీకి ప్రత్యేక కుర్తా, బెంగాలీ స్వీట్స్‌ను బహుకరించారు. మోదీని మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భేటీ అనంతరం మమత మాట్లాడుతూ.. తమ మధ్య సమావేశంలో సంతోషకరంగా జరిగిందన్నారు. బెంగాల్ రాష్ట్ర పేరు మార్పులో ప్రధాని సానుకూలంగా స్పందించారని ఆమె పేర్కొన్నారు. అలాగే వీరిద్దరి భేటీ సందర్భంగా పలు అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని పలు సమస్యలు, ఎన్ఆర్సీ గురించి మమత ప్రధాని ద ృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం. కాగా ప్రధానిగా మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరవాత వీరిద్దరి మధ్య భేటీ జరగడం? ఇదే తొలిసారి కావడంతో, వారి భేటీపై ఆసక్తినెలకొంది. బీజేపీని అన్ని విషయాల్లో విమర్శించే మమత అకస్మాత్‌గా మోదీతో భేటీతో రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

# విజయభాను

## సంపాదకీయం

### 'క'న్నీటి గోదారి

పాపికొండల పడవ విహారయాత్ర కాస్తా విషాదయాత్రైంది. 64 మంది యాత్రికులు, సిబ్బందితో కలిపి 73 మందితో బయలుదేరిన పడవ దేవీపట్నం మండలం కచులూరు మందం దగ్గర ప్రమాదానికి గురై పెను విషాదాన్ని మిగిల్చింది. పాపికొండల ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, గోదావరి అలలపై ఆనంద డోలికల్లో తేలియాడుతూ పోతున్న వారు అనుకోని ప్రమాదానికి గురై అసువులు బాశారు. పడవ ప్రమాదాన్ని గ్రహించిన సమీప తొంటుగుంట గిరిజన గ్రామస్తు లు ఇరువై ఆరు మందిని తమ నాటు పడవల సాయంతో ఆదుకుని ఒడ్డుకు చేర్చారు. అడవి బిడ్డ లు ధైర్య సాహసాలతో మానవత్వాన్ని చాటుకోకుంటే మృతుల సంఖ్య మరింత పెరిగి ఉండేది. ఈ పడవ ప్రమాదంలో వరంగల్ నుంచి వెళ్లిన 14 మందిలో తొమ్మిది మంది గల్లంతయ్యారు. ఇక హైదరాబాద్ నుంచి వెళ్లిన 22 మంది పరిస్థితి ఏమిటో తెలియటం లేదు. తీవ్ర ఉధృతితో ప్రవహిస్తున్న గోదావరిలో జాతీయ విపత్తు సహాయక బృందాలు చేపడుతున్న గాలింపు చర్యలకు తీవ్ర విఘాతం కలుగుతున్నది. ఆచూకీ లేకుండాపోయిన వారికోసం చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలిస్తున్న దాఖలాల్లేవు. ఉభయ రాష్ట్రాల నుంచి విహారయాత్రకు వెళ్లి విగతజీవులై ఇంటికి చేరిన వారి రోదన ఒకటైతే, కనిపించకుండా పోయిన వారి కుటుంబీకులు పడుతున్న ఆందోళన వర్ణనాతీతం. పడవ ప్రమాదానికి ప్రకృతి ప్రకోపం కన్నా మానవ తప్పిదమే ప్రధాన కారణంగా తెలుస్తున్నది. పడవను నడిపే ఇద్దరు సరంగులూ కొత్తవారు. నది లోతుపాట్లు ఏ మాత్రం తెలియనివారు. నదికి చివరి అంచులదాకా పోవటంతో లోతు తక్కువగా ఉండి, బండరాళ్లతో నిండి ఉండటం కారణంగా పడవ రాళ్లను ఢీకొని పెద్ద కుదుపుతో ఆగిపోయిందనేది ఒక కథనం. మూడు దశాబ్దాల్లో పడవ ప్రమాదాల్లో వంద మందిదాకా చనిపోయారు. నిజానికి జల రహదారి ప్రయాణాల్లో తీసుకోవాల్సిన చర్యలను పడవ నిర్వాహకులకు పరిమితమైనవిగా భావించి ఒదిలేయకూడదు. పడవ నిర్వాహకులు, జల వనరులు, పర్యాటం, రెవెన్యూ, పోలీసు వ్యవస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసంర ఎంతైనా ఉంటుంది. ప్రస్తుత పడవ ప్రమాదం విషయంలో వరద ఉధృతి గురించి రెవెన్యూ, పోలీసు వ్యవస్థల పర్యవేక్షణ ఉండి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేదే కాదు. బండరాళ్లను బలంగా ఢీకొనటంతో వైరు తెగిపోవటంతో ఇంజిన్ ఆగిపోయింది. ఆ కుదుపుతోనే పడవ పై భాగాన కూర్చున్న వారిలో చాలామంది నీటిలో పడిపోయారు. యాత్రికులు తీవ్ర భయభ్రాంతులై పడవకు ఒకవైపు చేరటంతో కూడా పడవ ఒరిగిపోయి నీటిలో మునిగినట్లు చెబుతున్నారు. ప్రమాద సమయంలో చాలామంది పడవ గ్రౌండ్‌ఫ్లోర్‌లో భోజనాలు చేస్తున్నందున, వారంతా పడవ నుంచి బయటపడి నీటిలో తేలియాడే పరిస్థితి ఉంటుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదానికి ప్రధాన కారణం సరంగులిద్దరూ కొత్తవారు కావడమేనని అర్థమవుతున్నది. పడవను నడిపే ఇద్దరిలో ఒకరైనా నదిపై పూర్తి అవగాహన కలిగినవారై ఉండాలి. కానీ ఇద్దరూ కొత్తవారే కావడం వల్ల నది ఆనుపానులు తెలువకుండా నడిపించారు. అలాగే ఇరువై కన్నా ఎక్కువమంది ప్రయాణించే పడవకు రెండు ఇంజిన్లు ఉండాలి. కానీ ప్రస్తుత పడవలో రెండో ఇంజిన్ చెడిపోయి ఉన్నట్లు చెబుతున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా వరద ఉధృతిని గమనిస్తూ ఉండాలె. రెండున్నర లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం కన్నా ఎక్కువ ఉంటే ప్రమాదకరం. పడవలు ప్రయాణం చేయకూడదు. వరద ఉధృతి కారణంగానే గత మూడు వారాలుగా గోదావరిలో పడవ ప్రయాణాలను నిలిపేశారు. కానీ ఐదు లక్షల క్యూసెక్కుల వరద ఉధృతితో నది ప్రవహిస్తున్నప్పటికి కూడా పడవ ప్రయాణం చేపట్టడం నేరపూరిత నిర్లక్ష్యం. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే భద్రతా చర్యల గురించి చర్చలు సాగుతాయి. కొద్దిరోజులు గడువగానే యథాస్థితి కొనసాగుతుంది. మూడు దశాబ్దాల్లో పడవ ప్రమాదాల్లో వంద మందిదాకా చనిపోయారు. నిజానికి జల రహదారి ప్రయాణాల్లో తీసుకోవాల్సిన చర్యలను పడవ నిర్వాహకులకు పరిమితమైనవిగా భావించి వదిలేయకూడదు. పడవ నిర్వాహకులు, జల వనరులు, పర్యాటక విభాగం, రెవెన్యూ, పోలీసు వ్యవస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత పడవ ప్రమాదం విషయంలో వరద ఉధృతి గురించి రెవెన్యూ, పోలీసు వ్యవస్థల పర్యవేక్షణ ఉండి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేదే కాదు. గత అనుభవాల దృష్ట్యానైనా కనీస జాగ్రత్తలు తీసుకుంటే పదుల సంఖ్యలో ప్రాణాలు నీటి పాలయ్యేవి కావు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయటం, కాలుష్యరహిత ప్రయాణాలను ప్రోత్సహించటంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జల మార్గాలకు పెద్దపీట వేస్తున్నది. దీనిలో భాగంగానే జల రవాణా మార్గాలను గుర్తించి వాటి నిర్వహణా, భద్రతా చర్యల గురించి కమిటీ సిఫారసులను అమలు చేయాలని రాష్ట్రాలను కోరింది.

## పౌర హక్కుల దినోత్సవం విధిగా నిర్వహించాలి



శ్రీకాకుళం : పౌర హక్కుల దినోత్సవంను ప్రతి నెల 30వ తేదీన విధిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఎస్.సి, ఎస్.టి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం బుధ వారం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ జె నివాస్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవంను ప్రతీ నెల విధిగా నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహనకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకుగాను ముందుగా షెడ్యూల్ తయారు చేసి కమిటీ సభ్యులకు తెలియజేయాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమాలు మండల స్థాయిలో నిర్వహించాలని పేర్కొన్నారు. పౌర హక్కుల దినోత్సవం కు సంబంధించి, చట్టాలపై అవగాహనకు కరపత్రాలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. డి పట్టాలు కలిగిన ఎస్.సి, ఎస్.టీలకు సహకార బ్యాంకులు రుణాల మంజూరుకు బ్యాంకర్స్ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి పెండింగులో ఉన్న కేసుల వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. ఎస్పీ ఆర్.ఎన్. అమ్మిరెడ్డి మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవం ఏ గ్రామంలో అయినా నిర్వహించవచ్చు. అందరికీ అవగాహన అవసరమన్నారు. రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ అత్యాచార కేసులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. 2019లో కూడా 59 కేసులు నమోదయ్యాయని చెప్పారు. కేసులను తప్పుడు విధానాలతో నమోదు చేయకూడదని పిలుపునిచ్చారు. అత్యాచార కేసులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొంటూ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు. పలాస శాసన సభ్యులు డా.సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఎస్. సి, ఎస్.టి లకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె వి ఆదిత్య లక్ష్మి ఎల్.ఎన్. పేట భూమి ఆక్రమణలపై 20న అధికారుల సంయుక్త పరిశీలన ఉందని తెలిపారు. బ్యాక్ లాగ్ పోస్టుల నియామకాలను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చేపడుతున్నామని చెప్పారు. 109 ట్రయల్ కేసులు పెండిగులో ఉన్నాయని చెప్పారు. ఎస్.సి, ఎస్.టి(పి.ఓ.ఏ) కేలులు 2015లో ఒక కేసు నమోదు కాగా, 2018లో 12, 2019లో 48 కేసులు వెరశి 61 కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. కమిటీ సభ్యులు బేసి మోహన రావు మాట్లాడుతూ ఎల్.ఎన్. పేట మండలంలో ఎస్.సి లకు కేటాయించిన 30 సెంట్ల భూమిని ఇతరులు ఆక్రమిస్తున్నారని చెప్పారు. కమిటీ సభ్యులు బోసు మన్మథరావు మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టీల పై జరుగుతున్న అత్యాచారాల కేసులు నిర్వీర్యం అవుతున్నాయని, బాధితులకు న్యాయం జరగటం లేదని తెలిపారు. 2017లో జరిగిన ఘటనలకు శ్రీకాకుళం మండలం పెద్దపాడు, భామిని మండలం తాలాడా, ఘనసర గ్రామాలకు చెందిన బాధితులకు నష్టపరిహారం ఇంకా అందలేదని తెలిపారు. ఎచ్చెర్ల మండలంలో జాతీయ రహదారి విస్తరణలో ఎస్.సి కుటుంబాలకు నష్టపరిహారం అందలేదని, ఎస్.సి కార్పొరేషన్ లో నియమ నిబంధనలను సక్రమంగా అమలు చేయడం లేదని తెలిపారు. ఎస్.సిలో లేని కులాలకు కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయరాదని అన్నారు. బెంథోరియా, బేడజంగాలు వంటి కులాలు ఎస్.సిలో లేదని తెలిపారు. గుర్రం జాషువా విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఎచ్చెర్ల మండలానికి చెందిన లింగాల రామకృష్ణ మాట్లాడుతూ మండల స్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, ఆర్డీఓ లు కుమార్, ఐ కిశోర్, డిఎస్పీలు ఏ.యస్.చక్రవర్తి,ఏ.సత్యనారాయణ, సి.హెచ్.జి.వి.ప్రసాద్, డి.ఎస్.ఆర్.వి.సత్యన్నారాయణ మూర్తి, ప్రసాద్, యం.శివరామ కృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ డిడి కమల, ఎల్.డి.ఎం హరి ప్రసాద్, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశ్వర రావు, స్వీప్ సంస్థ డైరెక్టర్ రమణ మూర్తి, ఎస్.సి, ఎస్.టి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో మధురవాడ

- చెరువును తలపిస్తున్న పాఠశాల
- వాహన చోదకులకు పలు ఇబ్బందులు



మధురవాడః మహా విశాఖ నాలుగైదు వార్డుల్లో బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి మధురవాడ ప్రాంతం జలమయమైంది, మధురవాడ ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలన్నీ వర్షపు నీరు తో నిండిపోయింది, బక్కన్నపాలెం, పీఎం పాలెం, రేవాళ్ళపాలెం, నగరంపాలెం, మధురవాడ, కొమ్మాది పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి వరద నీరు పొంగిపొరలి చెరువులను తలపించాయి. మధురవాడ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణం, మధురవాడ ఫ్లైఓవర్ క్రింద వర్షపు నీటితో నిండిపోయింది. స్కూలు, ఆఫీసుల కు ఈ ప్రాంతాల మీదుగా వెళ్లే వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

జోన్ వన్ జీవీఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు డ్రైన్ల పూడిక చర్యలు చేపట్టకపోవడంతో మధురవాడ ప్రాంతం తో సహా పలు కాలనీలు జలమయమయ్యాయి. ఇప్పటికైనా అధికారులు ఇలాంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## అర్హులైన ఆటో, ట్యాక్సీ, మేక్సీక్యాబ్ డ్రయివర్లకు పదివేల ఆర్థిక సహాయం

ట్రాన్స్‌పోర్ట్, ఆర్ అండ్ బి శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి యం.టి.క్రిష్ణబాబు



విశాఖ సిటీ: అర్హులైన ఆటో, ట్యాక్సీ, మేక్సీ క్యాబ్ పాసెంజర్ వాహనాలకు మాత్రమే పదివేలు ఆర్థిక సహాయం పొందడానికి అర్హులని రాష్ట్ర రవాణా, రహదారులు, భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి యం.టి.క్రిష్ణబాబు పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో జోనల్ కమిషనర్లు, యుసిడి అధికారులతో బుధవారం ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు పొందవచ్చునని పేర్కొన్నారు. కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యం లేనివారు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను గ్రామ వాలంటీర్/వార్డు వాలంటీర్లకు అందజేయవచ్చునని తెలిపారు.

లబ్ధిదారులు పంచాయతీ కార్యదర్శి/ వార్డు కార్యదర్శికి హార్డ్ కాపీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డ్రయివింగ్ లైసెన్సు డేటా బేస్‌లో డ్రయివింగ్ లైసెన్స్ ఆర్.సి.బుక్, దరఖాస్తుదారు పేరు, తెల్లకార్డు వివరాలు, ఆధార్ సంఖ్య, కమ్యూనిటీ సర్టిఫికేట్ ఉంటే దాని సంఖ్య, లేకుంటే స్వయంగా డిక్లరేషన్ చేయవచ్చు. సమావేశంలో జివియంసి కమిషనర్ డా.జి.సృజన, డిప్యూటి కమిషనర్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ జి.సి.రాజారత్నం, యుసిడి పిడి డా.వై.శ్రీనివాసరావు, ఏడిసి 2 ఆర్.సోమన్నారాయణ, అందరు జోనల్‌కమిషనర్లు, ఏపిడిలు హాజరైనారు.



*26వార్డు పూర్ణ మార్కెట్ వర్తక సంఘ సభ్యులతో నిర్వహించబడిన శ్రీ వినాయక చవితి పూజకు హాజరైనా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఈ ప్రోగ్రాంనకు మార్కెట్ ప్రెసిడెంట్ సాహు కమిటీ సభ్యులు, 26వార్డ్ ప్రెసిడెంట్ బొచ్చా రాము రెడ్డి, నాయనా రాజా రెడ్డి, బొచ్చా శ్రీను యూత్ వార్డ్ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.*



*26వార్డు పూర్ణ మార్కెట్ ఏరియాలో నిర్వహించబడిన శ్రీ వినాయక చవితి అన్నదానం ప్రోగ్రాం నకు హాజరైనా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, సుమారుగా 3000 లకు పైగా భక్తులు అన్న దానానికి హాజరయ్యారు. పూర్ణ మార్కెట్ శ్రీ వరసిద్ధి వినాయక సంఘం అధ్యక్షురాలు కనకమ్మ, సెక్రటరీ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 26వార్డు ప్రెసిడెంట్ బొచ్చా రాము రెడ్డి, నాయనా రాజా రెడ్డి, బొచ్చా శ్రీను యూత్ వార్డ్ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.*

## దుర్గాలమ్మ దసరా మహోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డు పరిధి చంద్రంపాలెం జాతర గట్టుపై వెలసిన దుర్గాలమ్మ అమ్మవారి దసరా మహోత్సవాలు ఈనెల 29 ఆదివారం నుంచి అక్టోబర్ 8 వరకు జరగనున్నాయని ఆలయ సంఘం అధ్యక్షుడు పిళ్ళా సూరిబాబు, ఆలయ ధర్మకర్త కృష్ణం నాయుడు తెలిపారు.

బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి గోడ పత్రికను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహ మూర్తి శర్మ మాట్లాడుతూ ఈ నెల 29 నుంచి అక్టోబర్ ఎనిమిదో తారీకు వరకు ప్రతిరోజు విశేష పూజలు జరగనున్నాయని భక్తులు తమ గోత్రనామాలతో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

తొమ్మిది రోజుల పాటు దుర్గాలమ్మ అమ్మవారిని పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకములు అలాగే అమ్మవారిని వివిధ రూపాల్లో తొమ్మిది రోజుల పాటు అలంకరించడం జరుగుతుందని భక్తులందరూ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు సేకరించాలని కోరారు.

కార్యక్రమంలో కృష్ణమూర్తి పాత్రుడు, ఉపాధ్యక్షులు పీవీజీ అప్పారావు, ఎస్ రాంబాబు, కార్యదర్శి తాతారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిళ్ళా శ్రీనివాస్, కోశాధికారి జగ్గుపిల్లి అప్పారావు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, విశాఖ దక్షిణం నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల తక్షణమే పరిష్కరించాలనే దృఢ నిశ్చయం తో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ , నేటి ప్రభుత్వం పరిపాలన విఫలం కావడంతో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయిన కారణంగా ప్రతీ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహించాలని దృఢ సంకల్పంతో బుధవారం మొదటి విడతగా రెండవ ఏరియాలో ఉదయం 10:30గంల నుండి 1:00గంల వరకు 22వార్డు రాములవారి వీధి, పేయిందోరపేటలో ప్రజా దర్బార్ నిర్వహించటం జరిగింది. మొదటి విడతగా మొదట ఏరియాలో ఉదయం 08:00 గంల నుండి 10:30 గంల వరకు 22వార్డు రెల్లి వీధి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ప్రజా దర్బార్ నిర్వహించటం జరిగింది.

## రూ.500 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- గిరిజన ప్రాంతాల్లో అంతర్గత రహదారులు వేయాలని ఆదేశం - జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్**



విశాఖపట్నం : గిరిజన ప్రాంతాల్లో ఆంబులెన్స్ లు వెళ్లేందుకు అంతర్గత రహదారులు వేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ కన్వర్జన్స్ పనులపై బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డ్వామా, పంచాయితీరాజ్, తదితర శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో 75 బి.టి. రోడ్లు వేయాలని, ఒక గ్రామం నుండి వేరొక గ్రామానికి కలిపే అంతర్గత రహదారులు వేయాలని అధికారులను ఆదేశించారు. అంగన్ వాడీ భవనాలు, గ్రామ పంచాయితీ భవనాలు నిర్మించాలని, ముందుగానే స్థలాలు చూసిన తరువాతే ప్రతిపాదనలు పంపాలని డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ సందీప్ ను ఆదేశించారు. పనులను త్వరితగతిన ప్రారంభించి, లక్ష్యాన్ని మించి పనులు చేయాలన్నారు. 2.24 కోట్ల పని దినాలు ఈ యేడాది కల్పించాలని లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 1.40 కోట్లు పని దినాలు కల్పించినట్లు ప్రాజెక్ట్ డైరక్టర్ సందీప్ కలెక్టర్ కు వివరించారు. ఆలాగే 473.44 కోట్ల రూపాయలు వేతనాలకు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 281.80 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు ఆయన తెలిపారు. మెటీరియల్ ఖర్చుకు ఇప్పటి వరకు 62.55 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు ఆయన వివరించారు. 500 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని కలెక్టర్ పి.డి.ని ఆదేశించారు. డి.ఇ.లతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని పంచాయితీరాజ్ ఎస్.ఇ. సుధాకర్ రెడ్డిని ఆదేశించారు. గ్రామ సచివాలయాలకు భవనాలు లేని చోట నిర్మించాలని చెప్పారు. గ్రామ సచివాలయాలు ఉండీ చాలని ప్రాంతాలలో అదనపు గదులు నిర్మించాలన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్., గిరిజన సంక్షేమం, అటవీ శాఖ, డిఆర్డిఏ, గృహ నిర్మాణం, పశు సంవర్ధక శాఖ, విద్యా శాఖ, మత్స్య శాఖ, పట్టు పరిశ్రమ, ఉద్యాన వన శాఖ, భూ గర్భ గనుల శాఖ, తదితర శాఖల పై సమీక్షించి ప్రతిపాదనలు త్వరిత గతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి సెల్వం, జడ్పి సిఇఓ రమణమూర్తి, డ్వామా పిడి సందీప్, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, పంచాయితీరాజ్ ఎస్.ఇ. సుధాకర్ రెడ్డి, డిపిఒ కృష్ణ కుమారి, గృహనిర్మాణ శాఖ పిడి జయరామాచారి, ఆర్డబ్ల్యుఎస్ రవి కుమార్, ఉద్యాన వన శాఖ ఎడి శైలజ, పట్టు పరిశ్రమ శాఖ పరమేశ్వరి, తదితర అధికారులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute.No. 56/2019**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**MVP Colony Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. B.Sai Kumari & Others ...Opponents**

**OP-1 : Bhojanapalli Sai Kumari, W/o. B.Gunna Kamaraju, Hindu, Aged 40 years,R/o.D.No. 45-33-13, Near Sangam Office, Akkayyapalem, Visakhapatnam-16. (Proper : Plot.No.96, GF-5, Marikavalasa, Madhurawada, Visakhapatnam-530048.**
**OP-3 : Chetikam Murali Krishna, S/o. Ramulu, Hindu, Aged 56 years, R/o.D.No.94-C, Type-II, Near Ramalayam Temple, Marripalem, Visakhapatnam-18.**
**OP-4 : Garikina Atchiah, S/o. Atchiah, Hindu, Aged 46 years, R/o. Type-I, Kasturi Nagar, Kailasapuram, Visakhapatnam-530024.**
**OP-5 : Bhojanapalli Sai Surendra, S/o. Gunna Kama Raju, Hindu, Aged 21 years, R/o. D.No.45-33-13, Near Sangam Office, Akkayyapalem, Visakhapatnam-16. (Proper : Plot.No.96, GF-5, Marikavalasa, Madhurawada, Visakhapatnam-530048.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **10-10-2019 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 10-10-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

## అపారిశుధ్య నిర్మూలన పట్ల దృష్టి పెట్టాలి : డిఎల్‌పిఒ శిరీషారాణి

కోటవురట్ల : పారిశుధ్య నిర్మూలన పట్ల దృష్టి పెట్టాలని నర్సీపట్నం డిఎల్‌పిఒ శిరీషారాణి అధికారులకు సూచించారు. ఈ మేరకు బుధవారం ఆమె మండలంలో జల్లూరు, బికెపల్లి, కైలాసపట్నం గ్రామాల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు. అనంతరం ఆమె అధికారులతో సమీక్ష జరిపారు. పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ కొండలరావు, వైద్యాధికారి ఉమా, కార్యదర్శులు పాల్గొన్నారు.

## 37వవార్డులో గ్రామ వాలంటరీలకు ఐడెంటిటీ కార్డుల అందజేత



విశాఖపట్నం : ఉత్తర నియోజకవర్గం బర్మా క్యాంప్ 37వ వార్డులో బుధవారం బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు)ఆధ్వర్యంలో బర్మా క్యాంప్ ఇంద్రానగర్ వన్ కమ్యూనిటీ హాల్లో గ్రామ వాలంటరీలకు ఐడెంటి కార్డు ఇవ్వబడినవి. ఈ కార్యక్రమంలో ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన పథకాలను ప్రజల వద్దకు చేరే విధంగా చేయాలని గ్రామ వాలంటరీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిఓ శంకరరావు మరియు వికాస్ ఆర్‌పిలు బిఎల్‌ఓలు బీసీ సెల్ ప్రెసిడెంట్ పి.గణేష్, పి.గోపి, కన్వీనర్లు పి.అప్పారావు కాంత రాజు బుజ్జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వచ్చేనెల 2 వరకు ఆయుష్మాన్ భారత్ పక్షోత్సవాలు

రోలుగుంటః ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ పక్షోత్సవాలను విజయవంతానికి కృషి చేయాలని బుచ్చెంపేట పిహెచ్‌సి వైద్యాధికారి సునీత పేర్కొన్నారు. వచ్చే నెల రెండో తేదీవరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# ప్రభుత్వ సహాయం సద్వినియోగం చేసుకోండి

**- వెంకన్నపాలెం ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో అనకాపల్లి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ - గోపీ కృష్ణ**



ఆటో డ్రైవర్లుకు అవగాహన కల్పిస్తున్న అనకాపల్లి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోపి కృష్ణ

చోడవరం : ఆటో, మ్యాక్సీ, కారు డ్రైవర్లుకు ప్రభుత్వం అందించ నున్న 10 వేల రూపాయల ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి మోటారు వెహికల్ ఇనస్పెక్టర్ గోపీ కృష్ణ అన్నారు.చోడవరం పట్టణంతో పాటు మండలంలోని వెంకన్నపాలెం, బుచ్చియ్యపేట మండలం వడ్డాది, కె.కోటపాడు, చౌడువాడ గ్రామాలలో ఆటో డ్రైవర్లుకు ప్రభుత్వం అందిస్తు్న ఆర్థిక చేయూత, వాటిని పొందేందుకు అవసరమైన ఆన్‌లైన్ ధరఖాస్తు విధానంపై బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టార. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ధరఖాస్తు ఫారాలు పంపిణీ చేసి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియపై అవగాహన కల్పించారు. ధరఖాస్తు చేసుకునేవారు అనకాపల్లి ఆర్టీవో కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో ఉచితంగా ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అర్హులైనవారంతా ఈ నెల 25లోగా ధరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే లబ్దిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆటో యూని యన్ నాయకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ రికార్డుల స్వచ్ఛీకరణపై కన్నూరులో గ్రామసభ



దీజుఖీూ=జు ౧౧జు ూచీూఖ=ాదీూజు ఇజ్రూఖ్ =జు+-

పరవాడ : పరవాడ మండలము కన్నూరు గ్రామంలో బుధవారము రెవిన్యూ రికార్డుల స్వచ్ఛీకరణపై రైతులుకు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనువాస్ మూర్తి హాజరైన్నారు. ఈ సందర్భంగా రైతులును ఉద్దేశించి అయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్త కము ఉండి ఆన్‌లైన్‌లో లేకపోవడము, భూమి అనుభవములో ఉండి పట్టాదారు పాస్ పుస్తకము ఇతరుల పేరున ఉండటము ఇటువంటి సమస్యలును దరఖాస్తు చేసుకుంటే, ఆ సమస్యలును పరిశీలించి పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ పి.వి.ఎల్.ఎన్ గంగాధర్‌రావు, పంచాయితీ విస్తరణా అధికారిణి పద్మజ, వ్యవసాయాధికారిణి చంద్రావతి, కార్యదర్శి యస్.ప్రసన్న కుమార్, అర్‌ఐ సత్తిబాబు, విఆర్వో నాగరాజు మరియు వాలెంటెరీలు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పూర్వవిద్యార్థి పంకజ్ ఈసిఈ విభాగం నుంచి ఉత్తీర్ణత



భీమునిపట్నం: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి వి.పంకజ్ ఈసిఈ విభాగం నుంచి ఉత్తీర్ణుడయ్యాడు. ఇటీవల హెచ్.సి.యు లో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో సిలికాన్ ఆస్ట్రేలియా ల్యాబ్స్ లో ఎంపికై సంవత్స రానికి 45 లక్షలు వేతనంగా నిర్ధారించారు. అతనిని అవంతి కళాశాల యాజమాన్యం సత్కరించి హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి విద్యార్థులు సంస్థకే కాదు దేశానికి కూడా గర్వకారణమని కొని యాడారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మరియు అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాస రావు జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం ప్రియాంక మేనే జింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్ కుమార్ విద్యార్థి నిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎన్‌వి.గణేష్, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని రాజ మహేంద్రవరం ఎమ్మెల్సీ సోము.వీర్రాజు కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్నిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఏఈవో ప్రసాద్, సూపరిం టెండెంట్లు అనకాపల్లి ప్రసాద్, గొల్లు సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు. అనంతరం ఏఈవో ప్రసాద్ శ్రీ స్వామివారి ప్రసాద మును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి కామర్స్ చిరంజీవి మరియు బీజీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మప్రియకు ఆంగ్లంలో డాక్టరేట్ అవార్డు



ఆంధ్రా యూనివర్శిటీ : ఆంగ్ల విభాగపు పరిశోధన విద్యార్థిని పి.పద్మప్రియకు మార్క్ ట్వయిన్; ఏ క్రిటిక్ ఆఫ్ అమెరికన్ సొసైటీ అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ అవార్డును ప్రకటించినది. పి.పద్మప్రియ మార్క్ ట్వయిన్ 19వ శతాబ్దపు అమెరికన్ సమాజంలోని వివిధ అంశాలపై చేసిన విమర్శనాత్మక అంశాలను పరిశోధనలో తెలియజేయడమైనది. బానిత్వం, నల్లజాతీయులపై విచక్షణ, కలర్ డిస్క్రిమినేషన్ మొదలగు అంశాలపై ట్వయిన్ తన రచనల ద్వారా సమాజంలో ఒక అవగాహన మరియు సంస్క రణలు తేవడానికి చేసిన ప్రయత్నాలను ఈ పరిశోధన వ్యాసంలో సవివరంగా పొందుపరచడం జరిగింది. అదేవిధంగా మార్క్ ట్వయిన్ భారతదేశ పర్యటనలో భాగంగా ఇక్కడి మహిళల స్థితి గతులు, బాల్యవివాహాలు, సతీ సహగమనం, వితంతువుల పరిస్థితులు గూర్చి ఆయన విమర్శలను కూడా పొందుపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ॥ పివిజిడి.ప్రసాద్‌రెడ్డి ఆమెను అభినందిస్తూ అవార్డు లెటర్‌ను ఆమెకు అందజేశారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి

నర్సీపట్నం : నర్సీపట్నం శ్రీదుర్గామల్లేశ్వరి ఆలయం వద్ద జరుగు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు సతీమణి పద్మావతి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఈ కార్య క్రమంలో సిబిఎన్ ఆర్మీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముమ్మా రెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి), టీడీపీ నాయకులు, ఆలయ పూజారులు పాల్గొన్నారు.



విశాఖ పశ్చిమ నియోజకవర్గం 42వ వార్డులో చీటీలు కట్టి మోసపోయినవారికి న్యాయం చేయాలని విశాఖ పోలీస్ కమిషనర్ ఆర్‌కె.మీనా (IPS) ని కోరిన డాక్టర్. విజయ ప్రసాద్ మళ్ళ Ex-MLA విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్.

# పోలీసులు వేధింపులు మానుకోవాలి

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : పోలీసులు వేధింపులు మానుకోవాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఇటీవల నర్సీపట్నంకు చెందిన సంతోష్ అనే యువకుడ్ని నర్సీపట్నం పోలీసులు వేధించడం వలనే ఆ యువకుడు పోలీస్‌స్టేషన్ మేడ మీద నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. దీంతో ఆ యువకుడి రెండు కాళ్లు విరిగిపోయాయన్నారు. సంతోష్ మళ్లీ కోలుకోవడానికి సుమారు సంవత్సరన్నర సమయం పడుతుందని ఆ కుటుంబాన్ని పోలీసులే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తన రాజకీయంలో చాలా పార్టీలు, ముఖ్యమంత్రులను చూశానని, రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా పోలీసుల వేధింపులు లేవన్నారు. పోలీసుల లేక గుండాల అనే అనుమానం వ్యక్తమవు తుందని విమర్శించారు. పోలీసుల అరాచక త్వాన్ని ప్రజలు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భారత దేశంలో ఎన్నో రాష్ట్రాలు తిరిగాను అక్కడ అందరూ ఏపీ పోలీస్ అంటే గొప్పగా చెప్పుకునేవారని, ఇతర రాష్ట్రాల పోలీసులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి ఏపీ పోలీసులు అవలంబించే పద్ధతులను చూసి వారి ఆయా రాష్ట్రాల్లో అమలు చేసే వారన్నారు.

సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకపోతే జిల్లా టీడీపీ నాయకులతో నర్సీపట్నంలో ధర్నా నిర్వహిస్తా మన్నారు. జిల్లా ఎస్పీ బాపూజీ ఇచ్చిన మాట ప్రకారం అధికారుల విచారణ నివేదికను వెల్లడిం చాలన్నారు. పూర్తిస్థాయి విచారణ చేయకుండా ముద్దాయిలపై 307 కేసు బనాయించడం అన్యాయమన్నారు. పోలీసుల తీరుపై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశామని, ఐపీఎస్ అధికారి పై చర్యలకు ఢిల్లీ కమిటీ ఫిర్యాదు చేశామని తెలిపారు. 307 కేసుపై సీఐ, ఎస్సైలకు కనీసం అవగాహన ఉందా అని ప్రశ్నిం చారు. 307 కేసు ఎలా పెట్టారా అనే విషయం పై హైకోర్టులో కేసు వేశామన్నారు. 37 సంవత్సరాల కేసులు నమోదు చేసి నిందితులను పోలీసులు దుర్భాషలాడటం మానుకోవాలన్నారు. అటువంటి చర్యలకు పాల్పడితే సెల్ ఫోన్ ద్వారా రికార్డింగ్ చేసి ఇస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలపై లేని పోని కేసులు పెట్టి, వేదిస్తున్న ప్రభుత్వం వారిని లంగదీసుకునే ప్రయత్నం చేస్తోందని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు.

పోలీసులు పెట్టిన కేసుల కారణంగా మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇది నిజంగా బాధకరమన్నారు.



గోదావరి బోటు ప్రమాదానికి గురైన మదుపాడ రమణ, తలారి అప్పలరాజు కుటుంబాలని కలిసి ప్రగాడ సానుభూతి తెలిపి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు

తూ.గో. కచ్చులురూ వద్ద జరిగిన బోటు ప్రమాదంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం బుచ్చిరాజుపాలేనికి చెందిన సీతారామరాజు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేసి ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే డా.విజయ ప్రసాద్ మళ్ళ



# పెద్దాపురం దర్గా సెంటర్‌లో భారీ అన్నదానం



పెద్దాపురం : స్థానిక దర్గా సెంటరులో బుధవారం ఉదయం గణేష్ నిమజ్జనం సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన సంతర్పణ సమారాధన నిర్వహించబడినది. ఈ సమారాధనకు భారీగా భక్తులు తరలివచ్చి, గణేశుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సుమారు 7వేల మంది భక్తులు రావడంతో గణేష్ నిమజ్జన, సమారాధన కార్యక్రమాలకు అందరూ ఆనందం, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ 1999లో ఈ ఆటో యూనియన్ ప్రారంభించబడినదని, ఈ యూనియన్‌లో 180మంది ఆటో ఓనర్లు, డ్రైవర్లు ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వ హించి, మహా అన్నదానం చేయడం జరుగుచున్నదని తెలిపారు. యూనియన్ అధ్యక్షులుగా సిమ్మ సింహాచలం, సెక్రటరీ యం.అర్జునరావు, ట్రెజరర్ గొర్లె శంకర్, సభ్యులు సప్పిడి వీరబాబు, తాళ్ళూరి మల్లిఖార్జునరావు, సీతన్న, శివ, నాగు ఉన్నారని తెలిపారు.

# మన్యంలో రోడ్లు లేని గ్రామలెన్నో?

- అంథకారంలో గిరిజనులు - అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన గ్రామాలు...



అరకులోయ : అరకులోయ నియోజకవర్గంలో రోడ్లు లేక ఆయా మారుమూల ప్రాంతల్లో నివసిస్తున్న గిరిజనులు నిత్యం ఎంతో నరకం చూస్తూ అంథకారం నుండి వెలుతురు ప్రాంతానికి వచ్చి మళ్ళి తమ గ్రామాలకు తిరిగి వెళ్ళాలంటే ఏదో చోట బస వుండి వెళ్ళాల్సి వస్తుందని ఎంతో ఆవేదన చెందుతూ వాపోతున్నారు. ఆనాటి నుండి నేటివరకు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 73 యేళ్ళు అవుతున్న తమ బ్రతుకులు మారడం లేదని కంటతడి పెడుతున్నారు. కనీసం తల దాచుకోవడానికి సరైన గూడు లేదు,. త్రాగడానికి కనీసం మంచి నీరు లేక ఊట,గెడ్డ నీరు త్రాగి అనేకమైన రోగాల బారిన పడి ఆసుపత్రికీ వెళ్ళకుండా రోడ్డు లేక మార్గ మద్యంలోనే ప్రాణాలు విడిచి పెట్టేస్తున్నామని అంటు వాపోతున్నారు. గర్భిణీలకు అయితే డోలిమోత సమయంలో ఆరోగ్యం విషమించి డోలిలోనే ప్రాణాలు వదిలేసిన రోజులెన్నో ఉన్నాయి అని హుకుంపేట మండలంలో, దుర్గం, గేదెలపాడు పంచాయతీలో ఎన్నో గ్రామాలు అనంతగిరి మండలం గుమ్మ, కరివేసు, మద్దిపాడు, కర్రిగుడ, ఎగువముల్లేలుతో సహా ఎన్నో గ్రామాలు అరకులోయ మండలంలో మొర్రిగుడ, జగ్ని, లోతెరు పంచాయతీలో ఎన్నో మారుమూల గ్రామాలని ఆ ప్రాంతాల గిరిజనులు ఐ.టి.డి.ఎ కార్యాలయంలో తమ పనులు కోసం వచ్చి బుధవారం పత్రిక ప్రతినిధికీ చెప్పుకొంటూ ఆవేదన వ్యక్తం చేసి కంటతడి పెట్టారు.

# వైసీపీ ఆధ్వర్యంలో 33వ వార్డులో సామూహిక సీమంతాలు



గర్భిణులను ఆశీర్వదిస్తున్న వైసీపీ నేత కె.గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం : వైసీపీ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు. సేవా కార్యక్రమాల్లో భాగంగా 33వ వార్డులో వైసీపీ నేత కె.గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసు కుని ఇక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు వార్డులోని నాయకు లందరం సమష్టిగా ప్రజ లకు అందే విధంగా కృషి చేసి తద్వారా వార్డులో వైసీపీని మరింత బలోపేతం చేస్తామన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు వార్డులోని సమస్యలు కూడా గుర్తించి వాటి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామన్నారు.

కార్య క్రమంలో వార్డు పార్టీ అధ్య క్షుడు దుప్పులపూడి శ్రీను, కోరాడ సత్య శివరావు, బోర ఈశ్వరరెడ్డి,ఆళ్ల శ్రీను, కాయల రామారావు, చిల్లా శ్రీనివాసరెడ్డి, జీరు శ్రీనివాసరెడ్డి, యడ్ల శ్రీనివాసరెడ్డి, మహిళా నేతలు ఎ.మంజుల, నక్కా సావిత్రి, బోయిన గీత, రమ, రవణమ్మ, కళ్యాణి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంగసాయి థియేటర్ ఫెస్టివల్ గోడపత్రిక ఆవిష్కరణ



విశాఖపట్నం : రంగసాయి నాటక సంఘం మరోసారి రంగస్థల ప్రియులను నాలుగు నాటికలతో కనువిందు చేయనున్నది. రంగసాయి థియేటర్ ఫెస్టివల్ పేరిట నిర్వహిస్తున్న నాటికల ప్రదర్శన గోడపత్రికను ఆకాశవాణి సహాయ సంచాలకులు కాకరపర్తి సత్యనారాయణమూర్తి ఆవిష్కరించారు. అక్టోబర్ 5న కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో 5 గంటలలో4 నాటికలను ప్రదర్శించ నున్నారు. ఇది విశాఖ నాటకరంగ చరిత్రలో తొలి ప్రయ త్నం. ఈ 4 నాటికలను (శ్రీకారం, కుక్కపిల్ల, తలుపులు తెరిచే వున్నాయి, అటకెక్కింది) సాయి ఆర్ట్స్, కొలకలూరు మరియు తెలుగు కళా సమితి, విశాఖపట్నం వారు ప్రదర్శి స్తారు. ఈ నాటికల కార్య క్రమానికి డోనర్ పాసులు కళాభారతి క్యాంటిన్ నందును మరియు దసపల్లా ప్రక్కన సాయి బాదంగీర్ సెంటర్ నందును లభించును. ఈ సందర్భంగా కాకరపర్తి సత్యనారాయణ మాట్లాడుతూ నాటక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న బాదంగీర్‌సాయిని అభినం దించారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణలో సంస్థ అధ్యక్షులు బాదం గీర్‌సాయి, సీనియర్ పాత్రికేయులు నాగనబోయిన నాగేశ్వర రావు, రంగసాయి సభ్యులు చిన్నబాబు, ఆర్టిస్ట్ అడ్డా ప్రతినిధి వినోద్ పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంతోనే డెంగ్యూను తరిమికొట్టొచ్చు

## పరవాడ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ యోగిత



పరవాడ: పరిసరాలు పరిశుభ్రముతోనే డెంగ్యూ, మలేరియా జ్వరాలును తరిమికోటచ్చుఅని పరవాడ వైద్యాధికారణి డాక్టర్ పి.యోగితఅన్నారు. బుధవారము అమె విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రముతోనే డెంగ్యూ,మలేరియా జ్వరాలునుతరిమి కోట్టచ్చుఅని అన్నారు.నీటినిల్వలు లేకుండా చూసుకోవాలనీ కోరారు. కాచి వాడపోచిన నీళ్ళు తీసుకోవాలని అన్నారు. ఖాళీ కొబ్బరిబొండాలును ఇంటిఅవరణములో ఉంచ రాదు అని తెలిపారు. ప్రతి శుక్రవారము డ్రై డే పాటిస్తామనీ అన్నారు. జ్వరము వచ్చిన వెంటనేసంబందిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

# ఈ నెల 23న సత్యదేవుని హుండీల లెక్కింపు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ది.23-09-2019 తేదీన ఉదయం 7.30 ని.లకు తెరచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయడమైనది.

# ఆటో, టాక్సీ, మ్యాకి క్యాబు ఓనర్లు కమ్ డ్రైవర్లకు

## ఆర్థిక సహాయం పథకాన్ని పరీక్షించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ యం.టి.కృష్ణబాబు



విశాఖసిటీ : మాధవదారలో ఉప రవాణా కమిషనర్ కార్యాల యాన్ని టి. ఆర్.బి ప్రిన్సిపల్ సెక్రటరీ యం.టి.కృష్ణబాబు ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన ఆటో, టాక్సీ, మ్యాకి క్యాబు ఓనర్లు కమ్ డ్రైవర్లకు ప్రభుత్వం ప్రకటించిన రూ.10,000/- ఆర్థిక సహాయం పథకాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి ఈ పదకాన్నికి సంబంధించిన కర పత్రములను విడుదల చేసి మరియు ఆటో మరియు ట్యాక్సీ యునియన్ నాయకులతో సమావేశమై మాట్లాడడం జరిగింది. ఈ సమావేశంలో ఈ యొక్క పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవలెనని కోరారు. ఈ పథకాన్ని కి సంబంధించి సవరించిన జి.ఓ యం.ఎస్.నెంబరు 38 గురించి బుధవారం తెలిపారు. ఈ జి.ఓ.లో లబ్దిదారులు ఆన్ లైనులో సాంకేతిక లోపాలు వలన గాని మరియే ఇతర కారణాల వలన గాని దరఖాస్తు చేసుకోలేకపోతే వారు భౌతిక ధరఖాస్తు నింపి వాటితో పాటు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగియున్న ఓనర్లు కమ్ డ్రైవర్లు అప్లికేషనులు www.aptransport.org వెబ్ సైటులో నుండి డౌనులోడు చేసుకొని, పూర్తి చేసిన అప్లికేషనును గ్రామ వాలంటీర్లకు గాని వార్డు వాలంటీర్లకు గాని అందజేయాలని తెలియజేశారు. ఈ పథకంలో ఇప్పటి వరకు భార్య, భర్త మరియు మైనర్ పిల్లల వరకు అవకాశం ఉండగా అదే కుటుంబంలోని మేజర్ అయిన కొడుకుకి లైసెన్సు ఉన్నచో తల్లి పేరు గాని, తండ్రులు పేరు గాని, భార్య పేరున్న వారికి కూడా ఈ పథకం వర్తించునని తెలియజేశారు.

అనంతరం కార్యాలయాన్ని మొత్తం పరిశీలించి ప్రజలకు అనుగుణంగా అందించే సేవలను గురించి ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజారత్నంని అడిగి తెలుసుకున్నారు.

# రైతు భరోసా పథకాన్ని వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న నాతవరం మండలం ఎఒ శైలజ

నాతవరం : రాష్ట్రంలోని రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తీసుకువచ్చిన రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించిందని మండల వ్యవసాయాధికారి శైలజ అన్నారు. బుధవారం మన్యపురట్ల, వైబి.అగ్రహారం, వల్సంపేట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకంలో వ్యవసాయ భూమి కలిగిన రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడా రైతు భరోసా అందించ నున్నారన్నారు. భూమి యాజమానితో పాటు ఒక కౌలు రైతుకు మాత్రమే ఈ పథకం వర్తించేందుకు వ్యవసాయానికి సంబంధించి ఒక ఎకరా భూమి, ఉద్యాన పంటలకు అర ఎకరం భూమిని కౌలుకు తీసు కున్న రైతులంతా కౌలు రైతులుగా గుర్తింపు కార్డులు పొందేం దుకు అర్హులన్నారు.

కౌలు రైతు తప్పక బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గానికి చెందిన వారై ఉండాలన్నారు. ఒక్కో కుటుంబానికి కేంద్రదం ఇచ్చే రూ.6వేలు, మరో రూ.6 500 రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.12, 500 చొప్పున అందిస్తుందన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో అర్హుల జాబితా సర్వే నిర్వహించి రైతు లను గుర్తిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో వీఆర్వో పి.రమేష్, ఎంపిఇఒలు, రైతులు పాల్గొన్నారు.



**తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి సుబ్బారెడ్డిని వైసీపీ విశాఖ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విశాఖ నగర పరిధిలో పలు అంశాలపై చర్చించారు. అదే విధంగా పార్టీ ప్రస్తుత పరి ణామాలు, భవిష్యత్తు కార్యా చరణ ప్రణాళికపై పలు అంశాలును ప్రస్తావించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.**



**స్థానిక పూడిమడక రోడ్డు, రామాలయం వీధిలో జై శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి లో భాగంగా బుధవారం స్వామివారి లడ్డూ వేలం పాట నిర్వహించారు. వేలంపేట లో స్వామి వారి లడ్డు ను భక్తుడు బి. టోనీ నవీన్ 4,300 రూపాయలకు దక్కించుకున్నారు. ఆయనకు వైసిపి నాయకులు కాండ్రేగుల చందు చేతుల మీదగా స్వామివారి ప్రసాదం అందజే శా రు. ఈ కార్యక్రమంలో బి.గణేష్, బి.సాయి, మళ్ల పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.**

## రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణను వినియోగించుకోవాలి : తహశీల్దార్ లింగయ్య

రోలుగుంట : రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మండల తహశీల్దార్ ఎస్.లింగయ్య సూచించారు. బుధవారం వైబి.పట్నంలో రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ గ్రామసభను నిర్వహించారు. భూముల వివరాలు, రైతులు చనిపోయిన వారి వారసులకు హక్కులు కల్పించడం, గుర్తింపు, మొబైల్ నంబర్లు అందజేయాలన్నారు. .

## గురజాడ వంటి సంఘ సంస్కర్తలు

# నేటి సమాజానికి ఎంతో అవసరం - ఐద్వా



విశాఖపట్నం : గురజాడ జయంతి సందర్భంగా 31వ వార్డు, న్యూకోలనీ లో గల కమలా నెహ్రూ కో- ఎడ్యుకేషన్ స్కూల్ లో విద్యార్థులకు ఐద్వా అక్కయ్యపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి యస్. గిరిజ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు కె.స్వతంత్ర కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలను మగపిల్ల లను సమానంగా చూడటం కుటుంబం నుండే ప్రారంభమవ్వాలని, గత కాలంతో పోల్చితే మహిళల అభివృద్ధికి అవకాశాలు పెరిగినప్పటికీ ఇప్పటికీ ఆడపిల్లలలో ఉన్నత విద్య చదువుతున్న వారి సంఖ్య తక్కువ గానే ఉందని అన్నారు. అన్నిరంగాలలో మగవారితో పాటు మహిళలు కూడా శ్రమించి తమ సత్తా చాటుకుంటున్నారని, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు అభివృద్ధి జరగకుండా దేశం ముందుకు పోలేదన్న సత్యాన్ని గుర్తించి ప్రభుత్వాలు మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు పెంచి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఐద్వా నగర సహాయ కార్యదర్శి ఆర్.యన్. మాధవి మాట్లాడుతూ సైన్స్ మరియు టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెంది, మహిళలు అంతరిక్షంలోకి దూసుకుని వెళ్తున్న ఈ రోజులలో కూడా ఆడపిల్లలను చిన్నచూపు చూడటమంటే సమాజం వెనుకపట్టు పట్టినట్లేనని అన్నారు. ఆచార సాంప్రదాయాలు, కట్టుబాట్లపేరుతో మహిళలను మరలా వంటగదికే పరిమితం చేయాలనుకుంటున్న మనువాదాన్ని తిప్పికొట్టి, మహిళల హక్కులు, సమానత్వం కోసం ఉద్యమించిన గురజాడ, కందుకూరి వీరేశలింగం, అంబేద్కర్ వంటి సంఘ సంస్క ర్తల వారసులుగా మహిళో ద్ధరణ, హక్కుల పరరక్షణ కోసం విద్యార్థి దశనుండే అవగాహన పెరగాలనే ఉద్ధే శ్యంతో ఐద్వాగా దేశవ్యాపితంగా అనేక కార్య క్రమాలు నిర్వహిస్తున్నదని, ఈ కార్య క్రమాలలో మేధావులు, అభ్యుదయవాదులు, యువతీ యువకులు భాగస్వాము లవుతున్నారని, ఈ ప్రచార ఉద్యమాన్ని అందరి సహకారంతో మరింత ముందుకు తీసుకునివెళ్తామని అన్నారు.'ఈ సమాజంలో ఆడపిల్లలను, మగపిల్లలను సమానంగా చూస్తున్నారా?'' అనే అంశంపై జరిగిన పోటీలకు స్వతంత్రకుమార్, అక్కయ్యపాలెం జోన్ సీఐటియూ కార్యదర్శి యం.ప్రదీప్ కుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

# బుల్లయ్య కళాశాలలో డీప్ వర్క్ పుస్తకంపై సమీక్ష

విశాఖపట్నం: స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాల బ్లాక్ 2 ఎసి సెమినార్ హాల్లో యూజి కోర్సెస్ డీన్ రియాజ్ మహమ్మద్ ఫ్యాకల్టీ ఫోరమ్ లో భాగంగా కాల్ న్యూపోర్ట్ రచించిన డీప్ వర్క్ అనే పుస్తకంపై సమీక్ష చేసారు.

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం తో ఆధునిక కాలంలో పుస్తకాలు చదవడం అనేది అటు అధ్యాపకులు ఇటు విద్యార్థులు విస్మరించడం విచారకరమైన విషయం అని, ముఖ్యంగా మేనేజ్మెంట్ అంశాలు చదివే , బోధించే వారు మారుతున్న ప్రపంచంలో దినదినం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మేనేజ్మెంట్ స్కిల్స్ పై అవగాహన కల్పించేందుకు ఆ అంశాలపై ప్రచురించిన పుస్తకాలపఠనం అత్యంత కీలకమైన విషయం అని, అడ్మినిస్ట్రేషన్ నిర్వహణలో ఇది చాలా ఉపయుక్తంగా ఉంటుంది అని ఈ సందర్భంగా గ్రంధ రచయిత స్పృశించి న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, వర్క్ మేన్ షిప్, ఏకాగ్రత చిత్తంతో కూడిన పరిశీలన చేసి నిత్యజీవితంలో వివిధ కవులు వివిధ అంశాలపై రచించిన పుస్తకాలు చదవడం వల్ల తార్కిక జ్ఞానం, మానసిక పరిణితి, ఉన్నత మైన ఆలోచన విధానం అలవర్చుకోవచ్చు అని, అంతర్జాల వినియోగం, సోషల్ మీడియా నెట్వర్క్, టి వి వీక్షణలు, అనవసర విషయాల పై చర్చ, తదితర అంశాలను వదిలిపెట్టి వ్యక్తిగత, సరళీకృత,రచనాసక్త విధానం అలవర్చుకోవచ్చు అని ఉటంకించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు మరియు రాజీవ్ గాంధీ యూనివర్సిటీస్ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ , ఛాన్సలర్ ఆచార్య కె సి రెడ్డి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వి బాలమోహన దాస్, కళాశాల డైరెక్టర్ డా కె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి ఎస్ కె చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ డా శ్రీ కాంత్ అసిస్టెంట్



ప్రిన్సిపాల్ ధనరాజ్, అసిస్టెంట్ డీన్స్ హెచ్ రంగనాయకులు, డా వి రాధాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇటీవలే గోదావరి బోటు ప్రమాదం లో చనిపోయిన 67 వ వార్డ్ ఎం.వి.సీతారామరాజు( స్వామి ) వయస్సు 48 మృత దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి సంబంధిత ఏం ఆర్ ఓ మరియు ఆర్ డీ ఓ తో మాట్లాడి వీరి కుటుంబానికీ న్యాయం చేయాలని కోరిన ఏం ఎల్ ఏ పీ జీ వీ ఆర్ నాయుడు (గణబాబు)

# విద్యార్థినీవిద్యార్థులకు ఫ్లవర్ మెకింగ్‌పై శిక్షణ



విశాఖపట్నం: శ్రీ శ్రీ సాయి సరిగమప లలితకళా తోరణం...దైవాలయం కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థు లకు ఫ్లవర్ మెకింగ్...ఒరెగామి. .. సరిగమప లలితకళా తోరణం కోర్స కో- ఆర్డినేటర్ రమాదేవి సవివరంగా వివరిం చటం జరిగింది. ...పాఠశాలలో మా కార్యక్రమాల నిర్వహణకు అనుమతిని...పూర్తి సహాయ సహకారాలను అందించిన ప్రధాన ఉపాధ్యాయులు దుర్గా ప్రసాద్ కు సహ ఉపాధ్యాయ సిబ్బంది కి హృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూన్నమని శ్రీ శ్రీ సాయి సరిగమప వ్యవస్థపక అధ్యక్షురాలు హర్ష వల్లి తెలియజేసారు.




# అభీష్టి సేవా పురస్కార్ గ్రహీత అనపర్తి సుదర్శన్‌కు ఘన సత్కారం



గాజువాక: నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ భ్యులు అనపర్తి సుదర్శన్ కు అభీష్టి సేవా పురస్కార్ డైనమిక్ మెన్ విభాగంలో అందుకున్న సంధర్భంంగా వైకాపా పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ (ఐటివిభాగం) కొల్లి నూకరెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు, బాక్సింగ్ క్లబ్ సభ్యులు బుధవారం సుధర్శన్‌ను ఘనంగా సత్కరిరంచారు. శాలువా కప్పి పుష్పగుఛ్ఛాన్నిచ్చి, పూల మాలను వేసి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా నూకరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని, తమవంతు సహకారాన్ని సమాజానికి అందించాలని, తద్వారా సమాజంలో మంచి గుర్తింపు, మనశ్శాంతి లభిస్తుందని అన్నారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రజామన్ననలను పొందుతున్న సుధర్శన్ మరిన్ని పురస్కారాలను అందుకోవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎఫ్.ఎస్.జె సభ్యులు, యు.వి.రావు, పుక్కల ఉమాపతి లావాణ్య, జాన్సన్, గుర్రాల రామారావు, బాక్కిం గ్ క్లబ్ సభ్యులు రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి



అమలాపురం,: అమలాపురం పార్లమెంట్ డివిజన్ వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వడ్రంగి సంఘం సిలుపు మేరకు స్థానిక ఈదరపల్లి 'కృష్ణవేణి టాలెంట్ స్కూల్' నందు విరాట్ విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు.

సంఘం కన్వీనర్ దేవాదుల సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅధ్యక్షునిగా బి.జె.పి రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణరాజు విచ్చేసారు.

ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ వృత్తులకు ఆరాజ్య దైవమని ప్రపంచానికి ఇంజనీరని ప్రతిఒక్క కార్మికుడు విశ్వకర్మను పూజించాలన్నారు. మరో ముఖ్యఅతిధి బండి రాధమ్మ మాట్లాడుతూ విశ్వకర్మ దేవశిల్పి పని మైసభ నిర్మించడంలో దేవతలకు ఆయుదాలు ఇవ్వడంలో ప్రధమ పాత్ర విశ్వకర్మదని అన్నారు.ఈరోజులలో మారడానికి కూడా దాని వెనుక విశ్వకర్మ ఆశీసులు ఉంటియని విశ్వకర్మ అంటే మహావిష్ణు అవతారమని తెలిపారు.

దేవాదుల మాట్లాడుతూ విశ్వకర్మ అంటే ఒక కులానికి చెందినవాడు కాదని ప్రతిఒక్క చేతివృత్తి కళాకారుడు ఆరాధించే దైవమని తెలుగు రాష్ట్రలలోనేకాకా దేశమంతా విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు.

ఈకార్యక్రమం లో పలువురు కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గున్నేపల్లి భీమశంకర్,మోర్త శ్యమ్,దామిశెట్టి సత్యనారాయణ,దంగేటి రామకృష్ణ,గోసంగి వెంకటేశ్వర(అ)వు,కాకరపర్తి గోపాలకృష్ణ,సన్మానకర్త కోకా గోపాలకృష్ణ, విస్సాకోటి త్రిణాదాచార్యులు మువ్వల పల్లంరాజుపి.వెంకట సుబ్బారావు, పోలమూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డీఎంకే హిందీ వ్యతిరేక నిరసన వాయిదా

చెన్నై: హిందీని జాతీయ భాషగా చేసేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఈనెల 20న తమిళనాడులో తలబెట్టిన నిరసన ప్రదర్శనలను డీఎంకే వాయిదా వేసింది. తమిళనాడు గవర్నర్ బన్వరిలాల్ పురోహిత్‌ను డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ బుధవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. అనంతరం తమ నిరసన ప్రదర్శనలను వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నట్టు డీఎంకే ప్రకటించింది. గవర్నర్ పిలుపు మేరకు ఆయనను కలిశాం. హిందీని జాతీయ భాషగా చేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదని ఈ సమావేశంలో గవర్నర్ తెలిపారు. డీఎంకే నిరసనలను ఉపసంహరించుకోవాలని కూడా కోరారు' అని స్టాలిన్ డీఎంకే ప్రధాన కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తమిళనాడుపై హిందీ బాషను రుద్దే ప్రయత్నం జరిగినప్పు డల్లా డీఎంకే వ్యతిరేకిస్తూనే ఉందని, గవర్నర్ చేసిన విజ్ఞప్తి మేరకు పార్టీ తలబెట్టిన నిరసనలను వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. కాగా, నిరసనల తదుపరి తేదీని మాత్రం డీఎంకే ప్రకటించలేదు.

## దిగ్విజయ్ సింగ్‌పై పరువునష్టం కేసు...!

భోపాల్: పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ నుంచి భజరంగ్ దళ్, బీజేపీ ముడుపులు తీసుకుంటున్నాయంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌పై పరువునష్టం కేసు దాఖలైంది. తమ సభ్యుల ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన దిగ్విజయ్ మీద పరువునష్టం కేసు వేస్తామంటూ ఇంతకు ముందే భజరంగ్ దళ్ పేర్కొన్న సంగతి తెలిసిందే. కాగా ఈ కేసుపై అక్టోబర్ 9న కోర్టులో విచారణ చేపట్టనున్నట్టు తెలుస్తోంది.

# పూజల పేరుతో ఇంటి యజామానికి టోకరా..

### -అద్దెకు ఇల్లు ఇస్తే....నిలువునా దోచేశారు

### -నిందుతులపై కేసునమోదు చేసిని న్యూపోర్టు పోలీసులు



గాజువాక: ఉండడానికి ఇల్లు అద్దెకిస్తే... నమ్మకంగా ఉంటూ ఇంటి యజమానికే టోకరావేసి నిలువుదోపిడికి వడిగట్టారు. రూ.4లక్షల20వేల నగదు, 7తులాల బంగారం, వెండి వస్తువులు, టీవీలను దోచుకున్న కేటుగాళ్ళను న్యూపోర్టు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పెద గంట్యాడ మండలం టిజిఆర్ నగర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. బుధవారం న్యూపోర్టు పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సి.ఐ. పైడిపునాయుడు తెలిపిన వివరాల ప్రకారం......పెదగంట్యాడ మండలం టిజిఆర్ నగర్‌లో దవులూరి చంద్రరావు కుటుంబసభ్యులతో నివాసం ఉంటున్నారు. సంవత్సరం క్రితం శ్రీకాకుళంనకు చెందిన వానపల్లి సీతారాం, తల్లి పద్మ, చెల్లెలు కుమారితో కలిసి అద్దెకు ఇల్లు కావాలని అడిగడంతో ఇంటిని అద్దెకు ఇచ్చిన యాజమాని దవులూరి చంద్రరావు కుటుంబసభ్యులతో నమ్మకంగా ఉంటూ ఏమైన సమస్యలుంటే చెబితే తాము దేవి ఉపాసకులమని పూజలు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చంద్రరావు భార్య నిర్మలకు నమ్మబలికారు. ఈ విషయం భర్తకు చెప్పకూడదని, అలా చెబితే భర్తకు ప్రాణహాని కల్గుతుందని ముందే భయపెట్టారు. వాళ్లు అడిగిన విధంగా ఇంటోని మొత్తం 7తులాల బంగారు ఆభరణాలు, వెండివస్తువులు, దపదపాలుగా రూ.4లక్షల 20వేల నగదును చెల్లించింది. చివరకు మోసపోయామని తెలిసుకున్న నిర్మల భర్తకు చెప్పడంతో న్యూపోర్టు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు చేసి నిందుతులపై కేసునమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు న్యూపోర్టు పోలీసులు తెలిపారు.

### జమ్మూ-కశ్మీరు నేతలు

# 18 నెలల్లో విడుదలవుతారు

## కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ : జమ్మూ-కశ్మీరులో గృహ నిర్బంధంలో ఉన్న నేతలు త్వరలోనే విడుదలవుతారని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఆ రాష్ట్రానికి వర్తించే అధికరణ 370ని రద్దు చేయడంతోపాటు రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడానికి ముందు రోజు నుంచి కొందరు ముఖ్య నేతలను గృహ నిర్బంధంలో ఉంచిన సంగతి తెలిసిందే.

కాంగ్రెస్ హయాంలో 1975 నుంచి 1977 మధ్య కాలంలో విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) 18 నెలలపాటు కొనసాగింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీనిని పరోక్షంగా ప్రస్తావిస్తూ, ఆగస్టు 4 నుంచి గృహ నిర్బంధంలో ఉన్న జమ్మూ-కశ్మీరు నేతలు 18 నెలల కన్నా తక్కువ కాలంలోనే విడుదలవుతారని చెప్పారు. మీడియా ప్రతినిథులు అడిగిన ప్రతిసారీ తాను ఇదే గడువును చెప్తున్నానన్నారు.

సాధారణ పరిస్థితులు నెలకొన్న తర్వాత జమ్మూ-కశ్మీరుకు రాష్ట్ర హోదా కల్పిస్తామన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీలపై విరుచుకుపడుతూ వంశపారంపర్య పాలనను కొనసాగించుకునేందుకు అధికరణ 370, అధికరణ 35ఏ వంటివాటిని ఉపయోగించుకున్నారని దుయ్యబట్టారు. అమాయక కశ్మీరీలను 70 ఏళ్ళపాటు అంధకారంలో ఉంచారన్నారు.

అధికరణ 370ని రద్దు చేయడంతో శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు సాకారమయ్యాయని జితేంద్ర తెలిపారు. యావత్తు దేశానికి ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాన మంత్రి ఉండాలని శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోరాడిన సంగతి తెలిసిందే.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో జాతి వ్యతిరేక, వేర్పాటువాద కార్యకలాపాలకు స్థానం లేదని జితేంద్ర చెప్పారు.

జమ్మూ-కశ్మీరు మాజీ ముఖ్యమంత్రులు ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ ప్రస్తుతం గృహ నిర్బంధంలో ఉన్న సంగతి తెలిసిందే.

ప్రజా భద్రత చట్టం క్రింద ఫరూఖ్ అబ్దుల్లాను నిర్బంధించారు. రెండేళ్ళ వరకు విచారణ లేకుండా ఏ వ్యక్తినైనా నిర్బంధించవచ్చునని ఈ చట్టం చెప్తోంది.

# భాజపా గూటికి చేరిన రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం అద్యక్షులు కెయన్ఆర్



గాజువాక: కె.యన్.ఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత, కిక్‌బాక్సింగ్ సంఘం అధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు కర్ణంరెడ్డి నర్శింగరావు బిజెపిలో చేరారు. బుధవారం గాజువాక పాతకర్ణవానిపాలెం శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణమండపంలో అట్టహా సంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రభాజపా అధ్య క్షులు కన్నాలక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు సమక్షంలో పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. పార్టీ కండువాను వేసి పార్టీలోనికి ఆహ్వానించి అనంతరం కన్నాలక్ష్మినారాయణ మాట్లాడుతూ భాజపా దేశంలో పటిష్టమైన, పారదర్శకమైన పాలనను అందిస్తుందని, ప్రజలు భాజపాకు వెన్నుదన్నుగా ఉన్నారని అన్నారు. కేంద్రంలోని మోది ప్రభుత్వం దేశప్రయోజనాలకు అవస రమైన చట్టాలను చేస్తూ, అభివృద్ధి, సంక్షేమం దిశగా పరుగులు పెడుతుందని, ఈ దశలో దేశంలో అనేక మంది భాజపాకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. వారి సేవలను భాజపా వినియోగించుకొని వారికి సముచితమైన స్థానం కల్పిస్తుందని అన్నారు. కర్ణరెడ్డి నర్శింగరావు మాట్లాడుతూ భాజపా పాలన పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. భారత ప్రధాని నరేంద్రమోది, కేంద్ర హోంమంత్రి అమీత్‌షాల పాలనతో దేశం సుభిక్షింగా ఉంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. పార్టీకి సేవలందిస్తూ, పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పిలు హరిబాబు, చలపతిరావు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, పార్టీ అధ్యక్షులు నాగేంద్ర, ఎం.ఎల్.సి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 'పాక్‌ను మోదీ ఎక్కడ ఉంచాలో

# అక్కడ ఉంచారు'

- 370 అధికరణకు సంబంధించి కేంద్ర నిర్ణయం
- జోహార్ జన్ ఆశీర్వాద్ యాత్ర
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

జంతర: జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370, 35ఏ అధికరణలను రద్దు చేయడం ద్వారా ప్రధాని మోదీ పాకిస్థాన్‌ను ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని, భారత్‌లో కశ్మీర్ అంతర్భాగమని కుండబద్ధలు కొట్టినట్టు చెప్పారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. 370 అధికరణకు సంబంధించి కేంద్రం తీసుకున్న నిర్ణయంపై తన వైఖరి ఏమిటో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని అన్నారు.

జార్ఖండ్‌లోని జంతరలో బుధవారం నిర్వహించిన జోహార్ జన్ ఆశీర్వాద్ యాత్రలో అమిత్‌షా మాట్లాడుతూ, మహారాష్ట్ర, జార్ఖండ్, హర్యానా రాష్ట్రాల్లో రాహుల్ పర్యటించేటప్పుడైనా 370 అధికరణపై తన వైఖరి ఏమిటో ప్రజలకు చెబితే బాగుంటుందని అన్నారు. తాము సర్జికల్ దాడులు జరిపినప్పుడు రాహుల్ వ్యతిరేకించారని, వాయిదాడులు జరిపితే సాక్ష్యాలు అడిగారని, దేశాన్ని ఏ దిశగా నడపాలని ఆయన అనుకుంటున్నారో ప్రజలకు ఇప్పుడైనా వివరణ ఇవ్వాలని అమిత్‌షా నిలదీశారు. పవిత్రమైన సంథాల్ పరగణ నుంచి తాము ప్రారంభించిన జన అశీర్వాద యాత్ర రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ సాధించే దిశగా తమను తీసుకెళ్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తాము రాష్ట్రాన్ని సమూలంగా అభివృద్ధి దిశగా మార్చివేశామని అన్నారు.

# చైనా ఓపెన్‌లో పీవీ సింధు ఆరంభం అదిరింది



చైనా ఓపెన్ తొలి రౌండ్‌లోనే సైనా నెహ్వాల్ ఓడిపోగా.. పీవీ సింధు అలవోక విజయంతో ప్రీక్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. చైనాకి చెందిన లీ జురుయ్‌ని కేవలం 34 నిమిషాల వ్యవధిలోనే సింధు ఓడించేసింది. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్ పీవీ సింధు బుధవారం చైనా ఓపెన్స్ ఘన విజయంతో ఆరంభించింది. చైనాలోని చాంగ్‌జౌ వేదికగా జరుగుతున్న చైనా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీ తొలి రౌండ్‌లోనే లండన్ ఒలింపిక్స్ విజేత లీ జురుయ్‌ని 21-18, 21-12 తేడాతో వరుస సెట్లలో పీవీ సింధు చిత్తుగా ఓడించేసింది. ఈ మ్యాచ్ ముందు వరకూ మొత్తం ఆరు సార్లు తలపడిన ఈ ఇద్దరు షట్లర్లు చెరొక మూడు మ్యాచ్‌ల్లో గెలుపొందారు. కానీ తాజా విజయంతో పీవీ సింధు 4-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చైనాకి చెందిన లీ జురుయ్ తొలుత పీవీ సింధుకి గట్టి పోటీనిచ్చేలా కనిపించింది. కానీ.. ఇటీవల స్విట్జర్లాండ్ వేదికగా ముగిసిన వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన సింధు దూకుడు ముందు జురుయ్ తేలిపోయింది. కేవలం 34 నిమిషాల వ్యవధిలోనే మ్యాచ్‌ని గెలుపుగా ముగించేసిన పీవీ సింధు.. ప్రీక్వార్టర్‌లోకి దూసుకెళ్లింది. ఈ టోర్నీలోనే భారత మరో స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ ఫస్ట్ రౌండ్‌లో పేలవ ఓటమితో ఇంటిబాట పట్టింది. థాయ్‌లాండ్‌కి చెందిన బుసావన్‌తో ఈరోజు ఢీకొట్టిన నెహ్వాల్ 10-21, 17-21 తేడాతో వరుస సెట్లలో పరాజయాన్ని చవిచూసింది. ఈ మ్యాచ్ 44 నిమిషాల్లో ముగిసింది.

# నీటి సంరక్షణ అందరి బాధ్యత

**అదరకొట్టిన మిస్టర్ అండ్ మిస్ అంజుర్ పోటీలు**

**నీటి సంరక్షణ కోసం మహా యజ్ఞం**

**వీ టీమ్ చైర్మన్ వీరుమామ**

విశాఖ సిటీః నీటి సంరక్షణ అందరి బాధ్యత అని చెబుతూ వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతూ కార్పొరేట్ సంస్థలకు, విద్యాసంస్థలకు,పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు







వీ టీమ్ చైర్మన్ వీరుమామ తెలిపారు. ఒక మహా యజ్ఞంలా ఈ నీటి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, దీనిలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలకి హైడ్రో జెల్ వాడటం అలవర్చుకోవాలని, అప్పుడు మనం 40 శాతం నీరుని ఆదాచేయవొచ్చని తెలిపారు.

అంజుర్ టెక్నాలిజీస్ మిస్టర్ అండ్ మిస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమదైన శైలిలో నీటికోసం చెపుతూ రాంప్‌పై నడిచారు. విజేతలుగా శ్రీనివాస్ తెర్రి, స్నేహ నిలిచారు. న్యాయ నిర్ణేతలుగా సంధ్య, కుష్బూ, జ్యోతి వ్యవహరించారు. అంజుర్ సి ఈ ఓ బాల, డైరెక్టర్ మురళి, ఆపరేషన్స్ హెడ్ రవి విజేతలకు బహుమతులు అందించారు. ఇలా ప్రతి సంస్థలోనూ అవగాహన కార్యక్రమాలు చేపడ్తామని వీరుమామ తెలిపారు.

# రక్తదానాన్ని ప్రోత్సహించండి

**పార్లమెంట్ మాజీ సభ్యులు డా.కంభంపాటి హరిబాబు పిలుపు**



విశాఖపట్నం : సేవా సప్తాహ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం రక్తదాన శిబిరం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన డా. కె.హరిబాబు ప్రసంగిస్తూ విశాఖ లాంటి మహా నగరానికి 25,000 పైగా రక్త యూనిట్స్ అవసరం కానీ 5,000 యూనిట్లను మాత్రమే మనం సేకరించగలుగుతున్నామని, రక్తదానంపై ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానానికి ప్రోత్సహించాలని కోరారు. విశాఖపట్నం లోని స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు 126 మందికి పైగా రక్తదానం చేశారని వారిని అభినందించారు.

గౌరవ అతిధి ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ రక్తదానంతో నలుగురి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని సేవా సప్తాహంలో భాగంగా స్వచ్ఛ్ భారత్, మొక్కలు నాటే కార్యక్రమం, రక్తదాన శిబిరం, వైద్య శిబిరాలు భారతావని అంతా జరుగుతున్నాయని అన్నారు.

ఈ సందర్భంగా నగర బీజేపీ అధ్యక్షులు ఎం.నాగేంద్ర ప్రసంగిస్తూ నగరంలో సేవా కార్యక్రమాలు అధిక సంఖ్యలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పి.వి.నారాయణరావు, ఎస్‌విఎస్.ప్రకాష్ రెడ్డి, సేవా సప్తాహ కన్వీనర్ రూపాకుల రవికుమార్, కె.సుహాసిని ఆనంద్, వి.మోహన్‌రావు, ఎం.రవీంద్ర రెడ్డి, జె.దామోదర్, యాదవ్, పి.ఈశ్వర్ వర్మ, అప్పలరాజు, మణికంఠ మరియు అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం



**పర్యాటక శాఖ మంత్రి ఎం. శ్రీనివాస రావు**

విశాఖ సిటీః పీల్చే గాలి, తాగే నీరు, తినే పదార్థాలు శుభ్రంగా ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యం బాగుంటుందని, పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఇవన్నీ బాగుంటా యని పర్యాటక సాంస్కృతిక క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఆయన జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు తెలిపారని, ఆరోగ్యం కావాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. ఆరోగ్యశ్రీ, కంటి పరీక్షలు, పౌష్టికాహార పంపిణీ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జె సి 2 ఎన్ వి సూర్యకళ, డిఎం హెచ్ఓ డాక్టర్ తిరుపతి రావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారిణి కృష్ణకుమారి, జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారి వి ఏ ఎన్ పాత్రుడు, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వసుందర తదితరులు పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ఆశా కార్యకర్తలు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.



రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ విశాఖ విచ్చేసిన సందర్భంగా పెందుర్తి మండలం సుజాతనగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త మాటూరి సంతోష్ కుమార్, పెందుర్తి నియోజకవర్గం బిజెపి పార్టీ నాయకులు కొనా మంగయ్య నాయుడు, కంభంపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంతోష్ కుమార్ 100 మందితో కలిసి బిజెపిలో చేరారు.



స్వర్గీయ ధర్మాన సావిత్రమ్మ వారి 7వ వర్ధంతి సందర్భంగామంత్రి ధర్మాన కృష్ణదాస్ తమ కుటుంబ సభ్యులతో కలసి నివాళులు అర్పించారు. శ్రీకాకుళం నగరంలోని ఆనందసాయి కన్వెన్షన్ సెంటర్లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పూజ్య నితాయి సేవిని మాతాజీ భగవద్గీత ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు, ధర్మాన రామదాసు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలక మండలి ఏర్పాటుకు జీవో విడుదల

**24 మంది సభ్యులు**

**నలుగురు ఎక్స్ అఫీషియో సభ్యులు**



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలిని ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. టీటీడీ పాలక మండలి సభ్యుల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం దాని చట్టంలో సవరణలు చేసిన నేపథ్యంలో 24 మంది సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలక మండలి చైర్మన్ గా వైవీ సుబ్బారెడ్డిని ప్రభుత్వం గతంలోనే నియమించింది. తాజాగా నియమించిన సభ్యుల్లో ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు కూడా ప్రాతినిథ్యం కల్పించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, దేవాదాయ శాఖ కమిషనర్, తుడా చైర్మన్, టీటీడీ ఈవో పాలక మండలిలో ఎక్స్ అఫిషియో సభ్యులుగా కొనసాగుతారు. 28 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీలో ముగ్గురు ఎమ్మెల్యేలతోపాటు పలువురు పారిశ్రామికవేత్తలు, రాజకీయ నేతలు, సమాజ సేవకులకు చోటు కల్పించింది.

***టీటీడీ పాలక మండలి సభ్యుల జాబితా..***

1. కే.పార్థసారథి (ఎమ్మెల్యే), 2. యూవీ రమణమూర్తిరాజు (ఎమ్మెల్యే), 3. ఎం.మల్లికార్జునరెడ్డి (ఎమ్మెల్యే), 4. పరిగెల మురళీకృష్ణ. 5. కృష్ణమూర్తి వైద్యనాథన్, 6. నారాయణస్వామి శ్రీనివాసన్, 7. జే.రామేశ్వరరావు, 8. వి. ప్రశాంతి, 9. బి.పార్థసారథిరెడ్డి, 10. డాక్టర్ నిచిత ముప్పవరకు, 11 నాదెండ్ల సుబ్బారావు, 12 డీ.పీ.అనంత, 13 రాజేష్ శర్మ, 14 రమేష్ శెట్టి, 15 గుండవరం వెంకట భాస్కరరావు, 16 మూరంశెట్టి రాములు, 17 డి.దామోదర్‌రావు, 18 చిప్పగిరి ప్రసాద్‌కుమార్, 19 ఎంఎస్ శివశంకరన్, 20 సంపత్ రవి నారాయణ, 21 సుధా నారాయణమూర్తి, 22 కుమారగురు (ఎమ్మెల్యే), 23 పుత్తా ప్రతాప్‌రెడ్డి, 24 కె.శివకుమార్

***ఎక్స్ అఫీషియో సభ్యులు..***

1 రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఎండోమెంట్), 2 దేవాదాయ శాఖ కమిషనర్, 3 తుడా చైర్మన్, 4 టీటీడీ ఈవో.

# చంద్రబాబూ శవ రాజకీయాలు మానుకో

- కోడెలను చంద్రబాబే రాజకీయ హత్య చేశారు
- జగన్మోహన్ రెడ్డి, విజయసాయి రెడ్డిపైన
- తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం
- వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నంః టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా శవ రాజకీయాలు మానుకుని వాస్తవాలను మాట్లాడాలని వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ సూచించారు. బుధవారం ఉదయం వైఎస్సార్ సీపీ నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు శవ రాజకీయ చరిత్ర ఎవరికి తెలియదని గతంలో ఎన్టీ రామారావును శారీరకంగా, మానసికంగా చంపేసి ఆయన శవం పైన ముఖ్యమంత్రి కుర్చీ వేసుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, అలాగే నిన్నకాక మొన్న హరికృష్ణ చనిపోతే ఆయన శవం దగ్గరే టిఆర్ఎస్ పార్టీతో పొత్తు కోసం పాకులాడిన వ్యక్తి సొంత బావమరిది చావును కూడా తన రాజకీయ లబ్ధికి ఉపయోగించుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఇపుడు కోడెల శివప్రసాదరావు మృతి పైన జవసత్వాలు కోల్పోయిన టిడిపి పార్టీకి పునాదులు నిర్మించాలనే దౌర్భాగ్యపు ఆలోచన చేసే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, శవ రాజకీయాలు ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. బ్రతికున్నప్పుడు చెప్పుల దండ వేస్తాడు కానీ చచ్చాక మాత్రం పూలదండ వేస్తాడు బ్రతికున్నప్పుడు అన్నం పెట్టడు కానీ చచ్చాక పిండం పెడతాడు బ్రతికున్నప్పుడు దెయ్యం అని తిడతాడు చచ్చాక మాత్రం దేవుడని పొగుడుతాడు. ఇది చంద్రబాబు వంచన తంత్రం.. అదే ఆయన రాజకీయ మంత్రం.. అని కొండా రాజీవ్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోడెల శివప్రసాదరావు ఆత్మహత్య మీద ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయని, ఫోన్ ఏమయిందో తెలియదు. ఆఖరుగా 24 నిమిషాలు ఎవరితో ఆయన బాధలను పంచుకున్నారో తెలియటం లేదని అదే విధంగా కోడెల ఇంటికి తాళాలు ఎందుకు వేయాల్సి వచ్చిందని, గుండెపోటుకి బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కి ఎందుకు తీసుకు వెళ్లాల్సి వచ్చిందని కోడలు కుమార్తెను ఆయన దోవతితో ఉరి వేసుకున్నారని చెప్పింది కానీ పోలీసులు మాత్రం కేబుల్ వైరుతో ఉరి వేసుకుని చనిపోయారు అంటున్నారన్నారు. ఇది ముమ్మాటికి కూడా చంద్రబాబు నాయుడు రాజకీయంగా చేసిన హత్యగానే ప్రజలు భావిస్తున్నారని, కచ్చితంగా టీడీపీ వాళ్ళు అందరూ కలిపి కూడబలుక్కుని కోడెల శివప్రసాదరావునీ ఒంటరిని చేసి మానసికంగా హింసించి ఆయనను రాజకీయంగా హత్య చేశారని కొండా రాజీవ్ గాంధీ మండిపడ్డారు.

కోడెల శివప్రసాదరావు ఆత్మహత్య గాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గానీ ప్రభుత్వానికి గానీ వైయస్ జగన్మోహన్ రెడ్డికి కానీ, విజయ సాయి రెడ్డికి గానీ ఎటువంటి సంబంధం లేదని ప్రభుత్వం ఎక్కడా కూడా కోడెలను వేదించలేదని కొండా రాజీవ్ గాంధీ స్పష్టంగా తెలియజేశారు. ఈ సమావేశంలో శ్రీనివాస గౌడ్, షరీఫ్, బర్కత్ అలీ, కే రామన్న, బోనీ శివరామకృష్ణ, పెందుర్తి నియోజకవర్గం యువజన అధ్యక్షుడు వినోద్, శశికళ, బాకి శ్యాం కుమార్ రెడ్డి, సత్యాల సాగరిక, కే వీరన్న తదిరులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com